


# విభారె
## తెలుగు దినపత్రిక
## VIBHARE TELUGU DAILY









PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 08 సెప్టెంబరు 2021 సంపుటి : 03 సంచిక : 33 పేజీలు : 4 వెల : రూ 3-00


### నూతన విద్యా విధానం అమలుపై
# సిద్ధం కావాలి: సీఎం జగన్

#### నాడు-నేడు, ఫౌండేషన్ స్కూళ్లపై సీఎం సమీక్ష



అమరావతి: నూతన విద్యా విధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని, ఆ దిశగా అడుగులు ముందుకేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. నాడు–నేడు, ఫౌండేషన్ స్కూళ్లపై మంగళవారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సీఎం సమీక్ష జరిపారు. రెండో దశ నాడు–నేడు పనుల ప్రగతిపై సమీక్షించారు. పాఠ్య పుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు, కనీసం మూడో తరగతి నుంచి సబ్జెక్టుల వారీగా టీచర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రికి అధికారులు వివరాలు అందించారు. ముందుగా వేయి స్కూళ్లను అఫిలియేషన్ చేస్తున్నామని అధికారులు తెలిపారు. అన్ని రకాల స్కూళ్లు సీబీఎస్ఈ అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఐసీఎస్ఈ అఫిలియేషన్‌మీద కూడా దృష్టిపెట్టాలని సీఎం సూచించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ ఏమన్నారంటే...:నాడు ? నేడు కింద రెండో విడతలో 12,663 స్కూళ్లురూ. 4535.74 కోట్ల ఖర్చుకు ప్రణాళికలు18,498 అదనపు తరగతి గదులు మూడో విడతలో నాడు?నేడు కింద 24,900 స్కూళ్లుదీనికోసం రూ.7821 కోట్ల ఖర్చు అంచనారెండో దఫా నాడు? నేడుకు సంబంధించి టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని సీఎం ఆదేశం?నాడు ? నేడు పనులకు సంబంధించి సచివాలయంలో ఇంజినీర్లకు శిక్షణ?సుమారు 12వేల మందికి శిక్షణ అందించనున్న అధికారులు?అనంతరం పేరెంట్స్ కమిటీలకు శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులుస్కూళ్ల నిర్వహణ, టాయిలెట్ల నిర్వహణలపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్న సీఎంనాడు నేడు కార్యక్రమం ద్వారా ఇంత డబ్బు ఖర్చుపెట్టిన తర్వాత కచ్చితంగా స్కూళ్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్న సీఎంలేకపోతే మళ్లీ పూర్వపు స్థితికి వెళ్లిపోతాయన్న సీఎంస్కూళ్లలో ఎలాంటి మరమ్మతులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే చేయించడానికి కంటిజెన్సీ ఫండ్ ఒకటి ప్రతి స్కూల్లో ఉంచాలన్న సీఎందీనిపై ఎస్ఓపీలను తయారు చేయాలన్న సీఎంజగనన్న విద్యాకానుకపై సీఎం జగన్ సమీక్షఈ ఏడాది విద్యాకానుక కింద నూటికి నూరుశాతం పంపిణీ పూర్తయిందని తెలిపిన అధికారులుకోవిడ్ పరిస్థితులు తగ్గుముఖం పడుతున్నందున వచ్చే ఏడాది పిల్లలు స్కూల్‌కు వెళ్లేనాటికే విద్యాకానుక అందించాలన్న సీఎంవచ్చే ఏడాది విద్యా కానుక కింద ఇవ్వనున్న వస్తువులపై సీఎంకు వివరాలు అందించిన అధికారులువిద్యాకానుక కింద ఇచ్చే వస్తువులు నాణ్యతగా ఉండాలని స్పష్టంచేసిన సీఎంవచ్చే ఏడాది నుంచి విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూ, స్పోర్ట్స్ డ్రస్ మంచి డిజైన్, నాణ్యత ఉండేలా చూడాలన్న సీఎంస్వేచ్ఛ కార్యక్రమం కింద స్కూల్లో ఆడపిల్లలకు శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ కార్యక్రమంఅక్టోబరు మధ్యంతరంలో కార్యక్రమం ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నామన్న అధికారులుఈ సమీక్షా సమావేశాంలో పాఠశాల విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, మహిళా, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వ శిక్షా అభయాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రిసెల్వి, పాఠశాల విద్యాశాఖ సలహాదారు ఏ మురళీ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ (ఎస్‌సీఈఆర్‌టీ) బి ప్రతాప్ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## థర్డ్‌వేవ్‌ను ఎదుర్కొనేందుకు టీకా ఒక్కటే మార్గం : ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



శంషాబాద్ : దేశంలోని ప్రతి ఒక్కరూ కరోనా థర్డ్ వేవ్‌ను ఎదుర్కొనేందుకు టీకా ఒక్కటే సరైన ప్రత్యామ్నయమని ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ పరిధిలోని స్వర్ణభారత్ ట్రస్ట్ (హైదరాబాద్)లో ఉచిత టీకాకరణ కార్యక్రమాన్ని ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, ఉషమ్మ దంపతులు ప్రారంభించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలోని 3 కేంద్రాలలో( హైదరాబాద్, నెల్లూరు, విజయవాడ) ఏకకాలంలో ఈ టీకా కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 5,000 మందికి టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ కరోనాతో సాగుతున్న పోరాటంలో కేంద్ర ప్రభుత్వం ప్రపంచంలోనే అతిపెద్ద టీకా కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. దీన్ని ప్రజాఉద్యమంలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని సూచించారు. దేశంలో గత ఆగస్టు లో 50 శాతం టీకాలు పూర్తి చేయడం ఎంతో గర్వకారణమని తెలిపారు. కరోనా మహమ్మారిని ఎదుర్కొనేందుకు శారీరక శ్రమ, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం, యోగ, ధ్యానం, ఆధ్యాత్మిక చింతన అలవరచుకోవాలని వివరించారు. అదే విధంగా వ్యక్తిగత శుభ్రతను పాటిస్తూ ప్రభుత్వాలు, నిపుణుల సూచనలు తప్పక పాటించాలని పేర్కొన్నారు.టీకాకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన స్వర్ణభారత్ ట్రస్టు నిర్వహకులు, భారత్ బయోటిక్, ముప్పవరపు ఫౌండేషన్, మెడిసిటీ హాస్పిటల్స్ ?(హైదరాబాద్), సింహపురి వైద్య సేవాసమితి, పిన్నమనేని సిద్దార్థ హాస్పిటల్స్? వారిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో భారత్ బయోటిక్ మేనేజింగ్ డైరెక్టర్ సుచిత్ర, స్వర్ణ భారత్ ట్రస్టు చైర్మన్ కామినేని శ్రీనివాస్, హైదరాబాద్ చాప్టర్ కార్యదర్శి సుబ్బారెడ్డి, మల్లారెడ్డి హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి, ట్రిపుల్ ఒలంపియన్ ముఖేష్ కుమార్, ఎమ్మెల్యేలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, కోటం శ్రీధర్‌రెడ్డి, వల్లభనేని వంశీ, నెల్లూరు కలెక్టర్ శ్రీ చక్రధర్‌బాబు, స్వర్ణభారత్ ట్రస్టీ దీపా వెంకట్, ముప్పవరపు ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టి ముప్పవరపు హర్షవర్ధన్, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## దేశాభివృద్ధికి న్యాయమైన, సమ్మిళిత విద్య ముఖ్యం : మోదీ



న్యూఢిల్లీ : ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే న్యాయమైన, నిష్పాక్షిక, సమ్మిళిత విద్య చాలా ముఖ్యమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం చెప్పారు. శిక్షక్ పర్వ్ కాంక్లేవ్ ప్రారంభం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్య సమ్మిళితంగా ఉండటం మాత్రమే కాకుండా, న్యాయంగా, నిష్పాక్షికంగా కూడా ఉండాలన్నారు. దీని కోసం మన దేశం ఆడియో బుక్స్‌ను ఉపయోగించుకుంటోందన్నారు. యూనివర్సల్ డిజైన్ ఫర్ లెర్నింగ్ (యూడీఎల్) ఆధారంగా భారతీయ సంకేత భాషా నిఘంటువును అభివృద్ధిపరచినట్లు తెలిపారు. మన దేశంలో మొట్టమొదటిసారి భారతీయ సంకేత భాషను పాఠ్య ప్రణాళికలో ఓ సబ్జెక్ట్‌గా చేర్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ భారతీయ సంకేత భాషా నిఘంటువు, టాకింగ్ బుక్స్, పాఠశాల నాణ్యత భరోసా, సీబీఎస్ఈ మదింపు నిబంధనావళి; నిష్ఠ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్, విద్యాంజలి పోర్టల్‌లను ఆవిష్కరించారు. పాఠశాల నాణ్యత భరోసా, సీబీఎస్ఈ మదింపు నిబంధనావళి చాలా ఉత్తమమైనదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు పాఠశాలలు, విద్య కోసం సాధారణ శాస్త్రీయ నిబంధనావళి మన దేశంలో లేదని, ఈ పరిస్థితి ఇప్పుడు మారిందని చెప్పారు. సాంకేతిక నైపుణ్యం ఈ రోజుల్లో చాలా అవసరమని, నిష్ఠ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ వల్ల ఉపాధ్యాయులు తమ సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవడానికి వీలవుతుందని చెప్పారు. విద్యార్థులు భవిష్యత్తులో క్రీడా రంగాన్ని ఎంచుకునే విధంగా ప్రోత్సహించడం కోసం ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా 75 పాఠశాలలను సందర్శించాలని ఒలింపియన్లు, పారాలింపియన్లను తాను కోరానని చెప్పారు. జాతీయ పురస్కారాలను స్వీకరించిన ఉపాధ్యాయులను మోదీ ఈ సందర్భంగా అభినందించారు.

## మహిళల భద్రత కోసం 'దిశ' చట్టం: సుచరిత



గుంటూరు: మహిళల భద్రత కోసం 'దిశ' చట్టం తీసుకొచ్చినట్లు హోం శాఖ మంత్రి మేకతోటి సుచరిత తెలిపారు. శాసనసభ, మండలిలో దిశ చట్టాన్ని ఆమోదించి కేంద్రానికి పంపాం.. కేంద్రం ఆమోదించగానే వెంటనే అమలు చేస్తామని పేర్కొన్నారు. దిశ యాప్‌తో ఇప్పటికే చాలామంది మహిళలను రక్షించినట్లు చెప్పారు.దిశ చట్టాన్ని కేంద్రం ఇంకా ఆమోదించలేదనే విషయం చంద్రబాబు నాయుడు, లోకేశ్ తెలుసని తెలిపారు. దిశ చట్టాన్ని అమలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. దిశ చట్టం కింద కొన్ని ప్రత్యేకమైన నేరాలు వస్తాయని ముందుగా లోకేష్ తెలుసుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం హయాంలో మహిళల రక్షణ ఏ విధంగా ఉందో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు.

## 'సీఎం జగన్ అన్ని మతాల విశ్వాసాలను గౌరవిస్తారు'

#### టీడీపీ, బీజేపీపై మంత్రి కొడాలి నాని ఫైర్



విజయవాడ: వినాయక చవితి పండగపై టీడీపీ, బీజేపీలు రాజకీయం చేస్తున్నాయి అని మంత్రి కొడాలి నాని మండిపడ్డారు. దేశమంతా వినాయక చవితికి ఏ నిబంధనలు ఉన్నాయో ఇక్కడ కూడా అవే అమలు చేస్తున్నాం అని కొడాలి నాని తెలిపారు. ఏపీలో అడ్రస్ లేని బీజేపీ రాజకీయం చేస్తూ విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తోంది అంటూ కొడాలి నాని మండిపడ్డారు.సోము వీర్రాజుకి విగ్రహాలతోనూ వినాయక చవితితోను రాజకీయం చేయడం అలవాటే అన్నారు కొడాలి నాని. తుప్పు చంద్రబాబు.. పప్పు లోకేశులు వినాయక చవితిపై ఇష్టానుసారం మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వాళ్ళిద్దరికీ శవం ఎక్కడ దొరుకుతుందో అని ఎదురుచూస్తున్నారు.. కరోనాతో ప్రజలకి ఇబ్బంది వస్తే రాజకీయం చేయడం కోసం ఇప్పుడు ఈ డ్రామా ఆడుతున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని మతాల విశ్వాసాలను గౌరవిస్తారు అని కొడాలి నాని స్పష్టం చేశారు.


## మంత్రి పెద్దిరెడ్డిని విమర్శించే స్థాయి మీకు లేదు: ఎమ్మెల్యే వసంత

#### గత పాలన తీరుతోనే రోడ్ల సమస్యలు
#### టీడీపీ విమర్శలను తిప్పికొట్టిన వసంత కృష్ణ ప్రసాద్



మైలవరం: వర్షాలు ఆగగానే రోడ్ల మరమ్మతులు, నిర్మాణం చేస్తామని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చెప్పినా కూడా పనీపాటా లేని టీడీపీ నాయకులు మాట్లాడడం తగదని మైలవరం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. టీడీపీ జూలో రకరకాల జంతువులతో ఏదేదో మాట్లాడిస్తున్నాడు అని చంద్రబాబు తీరుపై మండిపడ్డారు. మంత్రి పెద్దిరెడ్డిపై ఓ పందికొక్కు విమర్శలు చేస్తోందని ఎద్దేవా చేశారు. ఈ రెండేళ్లలో 1,883 కిలోమీటర్ల తారు రోడ్ల నిర్మాణం జరిగిందని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ తెలిపారు. టెండర్లు పూర్తయ్యాయని.. అయితే వర్షాకాలంతో పనులు ప్రారంభం కాలేదని చెప్పారు. టీడీపీ హయాంలో రోడ్లు వేసి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలోనే ఇంత పెద్ద గుంతలు పడ్డాయా? అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి స్థాయి ఏమిటో మీ నాయకుడికి బాగా తెలుసు ఆయన గురించి మాట్లాడే స్థాయి, అర్హత టీడీపీలోని వారెవ్వరికీ లేదని స్పష్టం చేశారు. అలా మాట్లాడిస్తే నీ స్థాయే దిగజారుతుందనేది చంద్రబాబు గుర్తించాలని హితవు పలికారు. రోడ్లు బాగున్నాయని మేము చెప్పడం లేదు.. కానీ కరోనాతో టెండర్లు సకాలంలో పూర్తి కాలేదని తెలిపారు. దీంతోపాటు వర్షాకాలంతో పనులు ప్రారంభం కాలేదని వివరించారు. రూ. 7,500 కోట్లతో రహదారులను ఏడాదిలో పూర్తి చేస్తామని అప్పటి పంచాయతీరాజ్ మంత్రిగా చెందిన ప్రబుద్ధుడి వల్లే ఈ గోతులు పడ్డాయని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ చెప్పారు.

## ఏపీలో కొత్తగా 1,178 కరోనా కేసులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో కొత్తగా 1,178 కరోనా పాజిటివ్ కేసులు నమోదు కాగా,11 మంది కరోనా బారిన పడి మృతి చెందారు. గత 24 గంటల్లో వైరస్ నుంచి 1,266 మంది బాధితులు కోలుకోగా.. ఇప్పటివరకు 19,94,855 మంది బాధితులు కోలుకొని డిశ్చార్జి అయ్యారు. రాష్ట్రంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 13,935కు చేరింది. రాష్ట్రంలో ఇప్పటివరకు 2,70,37,651 శాంపిల్స్‌ను పరీక్షించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంగళవారం రోజున హెల్త్ బులెటిన్ విడుదల చేసింది.

## ఏపీ ప్రభుత్వంపై మండిపడ్డ ఏపీ హైకోర్టు

అమరావతి: ఏపీ ప్రభుత్వంపై హైకోర్టు మండిపడింది. ఉపాధి హామీ పథకం బిల్లులు చెల్లించక పోవడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నెల 15 లోగా చెల్లించకపోతే కోర్టు ధిక్కార చర్యలు ప్రారంభిస్తామని హెచ్చరిక జారీ చేసింది. రెండు వారాల క్రితం 494 కేసులలో చెల్లింపులు చేయమని ఆదేశిస్తే కేవలం 25 కేసులలోనే చెల్లింపులు చేయడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. సర్పంచ్ ఎకౌంట్లోకి వేస్తే వారు కాంట్రాక్టర్‌కి చెల్లించడం లేదని ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. వారి వివరాలు ఇస్తే.. వారిపై కూడా కోర్టు ధిక్కార చర్యలు తీసుకుంటామని హైకోర్టు తెలిపింది. కొన్ని కేసులలో విచారణ జరుగుతుందని ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. విచారణ జరపకుండానే జరుగుతుందని చెబుతూ కోర్టును తప్పుదోవ పట్టిస్తున్నారని పిటిషనర్ తరపు న్యాయవాది పేర్కొన్నారు. రెండున్నరేళ్ల తర్వాత ఇప్పుడు విచారణ ఏంటని హైకోర్టు ప్రశ్నించింది. విచారణ చేపడితే పిటిషనర్లకు నోటీసులు ఇచ్చారా అని హైకోర్టు ప్రశ్నించింది.

## విద్యాదీవెన, ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్లపై అప్పీల్‌కు వెళ్తాం..

#### రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి: విద్యాదీవెన, ఇంటర్ ఆన్‌లైన్ అడ్మిషన్లపై అప్పీల్‌కు వెళ్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తే జవాబుదారీతనం ఉంటుందన్నారు. యాజమాన్యానికి ఇస్తే పిల్లల చదువుల బాధ్యత ఎవరు తీసుకుంటారని మంత్రి ప్రశ్నించారు. 40 శాతం మంది యాజమాన్యాలకు చెల్లించట్లేదనే అంశాన్ని పరిశీలిస్తున్నా మన్నారు. "కొన్ని కళాశాలల్లో పీఆర్వో వ్యవస్థ విద్యాదీవెన కోసమే అడ్మిషన్లు చేస్తున్నాయి. 75 శాతం అటెండెన్స్ లేకపోతే రెండో విడత రాదు. గతంలో ఇంటర్ అడ్మిషన్లలో రిజర్వేషన్లు పాటించలేదు. పూర్తి పారదర్శకత కోసమే ఆన్‌లైన్ విధానం. డిగ్రీ అడ్మిషన్లలో ఆన్‌లైన్ విధానం విజయవంతమైందని" మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు.


# సంపాదకీయం

బుధవారం 08 సెప్టెంబరు 2021

## జమిలీ ఎన్నికలు...ఎవరికి లాభం

జమిలి ఎన్నికల ప్రక్రియ అమల్లోకి రావడానికి అనేక అవరోధాలున్నాయి. కొన్ని అసెంబ్లీల కాల పరిమితిని పొడిగించాల్సి ఉంటుంది. మరికొన్ని అసెంబ్లీల కాల పరిమితిని అవసరాలకు తగ్గట్టుగా కుదించాల్సి ఉంటుంది. ఇదిచేయాలంటే రాజ్యాంగాన్ని సవరించాలి. దీనికి పార్లమెంటులో మూడొంతుల మెజారిటీ, అలాగే మొత్తం రాష్ట్రాల్లో సగం రాష్ట్రాల ఆమోదం తప్పనిసరి. లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీకు ఒకేసారి ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదన మరోసారి తెరమీదికి వచ్చింది. ఇందుకు 'లా-కమిషన్' కసరత్తు చేస్తున్నదని లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి కిరెన్ రిజిజు ఇటీవల వెల్లడించారు. జమిలి ఎన్నికలు నిర్వహించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంటే తాము అందుకు సిద్ధంగా ఉన్నామని ఎన్నికల సంఘం కూడా కిందటేడాది పేర్కొన్నది. జమిలి ఎన్నికలకు అనుగుణంగా ఓటరు జాబితాను తయారుచేసే కార్యక్రమంలో ఎన్నికల సంఘం ఉన్నట్టు తెలుస్తున్నది. ఇన్నాళ్లూ ప్రతిపాదన స్థాయిలోనే ఉన్న 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానాన్ని అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం వేగంగా పావులు కదుపుతున్నదని అర్థమవుతున్నది. లోక్‌సభకు, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదన కొత్తది కాదు. అటల్ బిహారీ వాజపేయి హయాంలో దీనిపై తొలిసారి చర్చ జరిగింది. 1951 నుంచి 1967 వరకు లోక్‌సభకు. శాసన సభలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. 1968లో హర్యానా రాష్ట్ర ప్రభుత్వం రద్దయింది. 1969లో బీహార్, పశ్చిమబెంగాల్ అసెంబ్లీలు రద్దయ్యాయి. దీంతో ఆ రాష్ట్రాల అసెంబ్లీలకు మధ్యంతర ఎన్నికలు జరపవలసి వచ్చింది. 1971లో లోక్‌సభకు మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. దీంతో ఏడాది పొడవునా దేశంలో ఎక్కడో ఒకచోట ఎన్నికలు జరగడం మొదలైంది. కేంద్రంలో ఎన్డీయే రెండోసారి అధికారం చేపట్టిన తర్వాత మళ్లీ జమిలి ఎన్నికల ప్రతిపాదన ముందుకు వచ్చింది. దీనిపై చర్చించడానికి 2019 జూన్‌లో ప్రధాని మోదీ అన్ని పార్టీలతో సమావేశం ఏర్పాటుచేశారు. మొత్తం 40 రాజకీయపార్టీలను ఆహ్వానిస్తే, 21 పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. కొన్ని పార్టీలు ఈ ప్రతిపాదనకు స్వాగతం పలికితే, మరికొన్ని వ్యతిరేకించాయి. బీజేపీ వంటి జాతీయపార్టీలకు ఈ ప్రతిపాదన లాభమనీ, ప్రాంతీయ పార్టీలకు నష్టమనే వాదనలు వచ్చాయి. సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటుచేయాలని అఖిలపక్ష సమావేశం నిర్ణయించింది. ఎన్నికల సంస్కరణలకు సంబంధించి 1999లో 'లా కమిషన్' ఇచ్చిన నివేదికలో జమిలి ఎన్నికల ప్రతిపాదనపై సానుకూలత వ్యక్తమైంది. ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల బోలెడన్ని లాభాలున్నాయని పేర్కొంది. ప్రభుత్వానికి కొన్ని వందల కోట్లు ఆదా అవుతాయని, ఈ మొత్తాన్ని ప్రజలకు ఉపయోగపడే మంచి పనులకు ఉపయోగించుకోవచ్చునని పేర్కొన్నది. అలాగే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోతాయన్నది. ఎన్నికల కోసం పెద్ద ఎత్తున పోలీసు బలగాలు, లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు విధులు నిర్వహించాలి. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే ఈ ప్రయాస తప్పుతుందని న్యాయ కమిషన్ సూచన. జమిలి ఎన్నికల ప్రక్రియ అమల్లోకి రావడానికి అనేక అవరోధాలున్నాయి. కొన్ని అసెంబ్లీల కాల పరిమితిని పొడిగించాల్సి ఉంటుంది. మరికొన్ని అసెంబ్లీల కాల పరిమితిని అవసరాలకు తగ్గట్టు కుదించాల్సి ఉంటుంది. ఇది చేయాలంటే రాజ్యాంగాన్ని సవరించాలి. దీనికి పార్లమెంటులో మూడొంతుల మెజారిటీ, అలాగే మొత్తం రాష్ట్రాల్లో సగం రాష్ట్రాల ఆమోదం తప్పనిసరి. దేశమంతా ఎన్నికలంటే అందుకు తగ్గట్టు పెద్ద సంఖ్యలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను సమకూర్చుకోవాలి. ఓటు పడిందా, లేదా అనేది తెలుసుకోవడానికి 'వోటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్' యంత్రాలను సమకూర్చుకోవాలి. వీటికి రూ.9284 కోట్లు ఖర్చవుతాయన్నది 2015 నాటి అంచనా. పదిహేనేండ్లకోసారి ఈ యంత్రాలను మార్చాలి. అంటే ప్రతి మూడు ఎన్నికల తర్వాత 'వోటర్ వెరిఫైడ్ పేపర్ ఆడిట్ ట్రయల్' యంత్రాలను కొత్తగా కొనుక్కోవాలి. ఇంత పెద్దమొత్తంలో ధనాన్ని ఎన్నికల పేరిట ఖర్చుపెట్టడం సమంజసమా అనే ప్రశ్న తలెత్తుతున్నది. జమిలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషన్ కొన్ని సూచనలు చేసింది. లోక్‌సభ కాలపరిమితి ప్రారంభమయ్యే తేదీ, అలాగే ముగిసే తేదీలను ముందుగానే నిర్ణయించుకోవాలన్నది ప్రధాన సూచన. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరైనా అవిశ్వాస తీర్మానం పెట్టాలనుకుంటే.. వాళ్లే ఆ తర్వాత ప్రధానిగా ఎవరుంటారో చెప్తూ వారి పేరిట విశ్వాస తీర్మానం పెట్టాలి. ఈ రెండు తీర్మానాలపై సభలో ఒకేసారి ఓటింగ్ జరగాలి. రాష్ట్రాల శాసనసభలకూ ఇదే విధానం వర్తింపజేయాలన్నది మరో సూచన. జమిలి ఎన్నికల ప్రతిపాదన వల్ల జాతీయపార్టీలకే మేలు జరుగుతుందన్నది ఒక వాదన. లోక్‌సభ ఎన్నికలప్పుడు ప్రజలు జాతీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని ఓటు వేస్తారని, అలాగే అసెంబ్లీ ఎన్నికలకు ప్రాంతీయ అంశాలను పట్టించుకుంటారనే అభిప్రాయం ఉన్నది. ఒకేసారి ఎన్నికలు జరగడం వల్ల స్థానిక అంశాలు గాలికిపోయి, అవుతాయనీ, ఫలితంగా జాతీయపార్టీలకు మేలు జరుగుతుందన్నది ప్రాంతీయ పార్టీల నేతల వాదన. జమిలి ప్రతిపాదన వెనుక ఆరెస్సెస్ రహస్య అజెండా ఉన్నదని ప్రాంతీయపార్టీల అధినేతలు ఆరోపిస్తు న్నారు. కొందరు రాజ్యాంగ నిపుణుల అభిప్రాయం ప్రకారం- 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' ఆలోచనే ఫెడరలిజం స్ఫూర్తికి వ్యతిరేకం. భిన్నత్వంలో ఏకత్వం అనే మౌలిక సిద్ధాంతానికి అర్థం లేకుండా పోతుంది. అధ్యక్ష తరహా పాలన సాగే అమెరికా వంటి దేశాలకు మాత్రమే 'ఒకే దేశం-ఒకే ఎన్నిక' విధానం పనికొస్తుంది. అనేక జాతులు, మతాల వారుండే మన దేశానికి ఇది పనికిరాదు. చివరికి జాతీయపార్టీలు బలోపేతమై, ప్రాంతీయపార్టీలు అంతరించిపోయే ప్రమాదం ఉంది. దీనివల్ల ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడి, దేశ సమగ్రత దెబ్బతింటుంది. కానీ ఈ జమిలి ఎన్నికల ప్రతిపాదనను వీలైతే 2022 లోక్‌సభ ఎన్నికల్లోనే అమలు చేయడానికి ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు వస్తున్న వార్తలు అభ్యంతరకరం.

## పోటీకి దూరంగా చంద్రబాబు..?



తిరుపతి, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)చంద్రబాబు ఇపుడు కొడుకు లోకేష్ గురించి ఆలోచిస్తున్నారు. ఆయన ఒక విధంగా పుత్ర ప్రేమతో నిండా మునిగారు. తన తరువాత లోకేష్ సీఎం కావాల్సిందే అన్నది చంద్రబాబు మార్క్ ఫిలాసఫీ. ఈ విషయంలో లోకేష్ ఎవరికంటే తక్కువ అన్నది బాబు వాదన. ఇంత పెద్ద పార్టీలో తన వారసుడి కంటే కూడా సీఎం పదవికి వేరే అర్హులు లేరని కూడా చంద్రబాబు గట్టిగా భావిస్తున్నారు. అందుకే ఆయన లోకేష్ కోసం ఏం చేయాలన్నా కూడా రెడీ అంటున్నారు. ఇక చంద్రబాబు వ్యూహాలు అన్నీ కూడా లోకేష్ చుట్టూనే తిరగడం విశేషం. కుప్పం పేరు వింటే చంద్రబాబు అన్న మాట కూడా ఠక్కున గుర్తుకు వస్తుంది. చంద్రబాబు తొలిసారిగా 1989లో అక్కడ నుంచి పోటీ చేసి గెలిచారు. ఆ తరువాత వరసబెట్టి మరో ఆరు సార్లు కుప్పం నుంచి బాబు గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు, ప్రధాన ప్రతిపక్ష నేతగా కూడా రాణిస్తున్నారు. ఒక విధంగా నారా ఫ్యామిలీకి కుప్పం అచ్చి వచ్చినదని చంద్రబాబు సెంటిమెంట్. అందుకే భావి ముఖ్యమంత్రి లోకేష్ జాతకం మారాలంటే కుప్పం ఎమ్మెల్యేగా ఆయన గెలిచి తీరాలని చంద్రబాబు అనుకుంటున్నారుట. ఇక మరో వైపు కొడుక్కి కుప్పం ఇస్తే చంద్రబాబు సంగతేంటి అన్న ప్రశ్న వస్తుంది. అయితే చంద్రబాబు మాత్రం వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయను అంటున్నారుట. కుప్పం ఇక మీదట ఏలమంటూ లోకేష్ కి ఇచ్చేసిన చంద్రబాబు తాను పోటీ చేయకుండా కేవలం పార్టీ ప్రచారానికే పరిమితం అవుతారని అంటున్నారు. అలా చేయడం వల్ల పార్టీ గెలుపు సాధ్యమవుతుందని తలపోస్తున్నారు. అదే నేపధ్యంలో జనాల్లో కూడా తాను పోటీ చేయలేదు అంటే ముఖ్యమంత్రి పదవి కంటే రాష్ట్ర ప్రయోజనాలు తనకు ముఖ్యమని చెప్పుకుని సానుభూతి పొందవచ్చునని వ్యూహ రచన చేస్తున్నారుట. సరే చంద్రబాబు మార్క్ పాలిటిక్స్ ఓకేగానే ఉంది. కొడుక్కి సీటు చూపిస్తారు. అసెంబ్లీ లోపలికి పంపుతారు. కానీ చంద్రబాబు పోటీ చేయకుండా ఉంటే క్యాడర్ గట్టిగా నిలబడి వర్క్ చేస్తుందా అన్నదే డౌట్. ఇక చంద్రబాబు పోటీకి దూరం అంటే ఓటమి భయమన్న సంకేతాలు కూడా వెళ్తాయని కూడా పార్టీ నాయకులు అంటున్నారు. మరో వైపు లోకేష్ ని ముందు పెట్టి చంద్రబాబు తప్పుకుంటే పార్టీ పుట్టె మునగడం ఖాయమని కూడా హెచ్చరించేవారూ ఉన్నారు. అయితే చంద్రబాబు ఇపుడు లోకేష్ గురించే ఆలోచిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో తన కొడుకు ఓడి వాడకూడదు, ఎమ్మెల్యే కావాల్సిందే. పార్టీ గెలిస్తే ఆ తరువాత ఎమ్మెల్సీగా అయినా తాను గెలిచి ముఖ్యమంత్రి కావచ్చు అన్నది చంద్రబాబు ప్లాన్ గా ఉందిట. చూడాలి మరి ఇది ఎంత వరకూ వర్కౌట్ అవుతుందో

## ఎరువులపై రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు డీలర్ల మధ్య వివాదం

కర్నూలు సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)యూరియా గరిష్ట చిల్లర ధర విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ప్రైవేటు డీలర్ల మధ్య వివాదం నెలకొంది. ఉత్పత్తి కేంద్రాల నుంచి యూరియాను డీలర్ పాయింట్ వద్దకు చేర్చేందుకయ్యే రవాణా ఖర్చులను ఎరువుల కంపెనీలు భరించాల్సి ఉండగా డీలర్ల నెత్తినేస్తున్నాయి. దాంతో డీలర్లు బస్తాకు నిర్ణయించిన ఎంఆర్‌పి కంటే రూ.30-40 అదనంగా రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ఇదిలాఉండగానే, యూరియా కావాలంటే తమ ఇతర ఉత్పత్తులను తప్పనిసరిగా కొనాలంటూ ఎరువుల కంపెనీలు డీలర్లకు షరతు పెడుతున్నాయి. వ్యాపారం కోసం కంపెనీల ఒత్తిళ్లకు తలగ్గిన డీలర్లు, యూరియా కోసం వెళ్లిన రైతులకు అవసరం లేని ఎరువులను, ఎంతమాత్రం పరిచయంలేని బయో ఉత్పత్తులను అంటగడుతున్నారు. కరోనా ఆర్థిక సంక్షోభ సమయాన అటు ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధర ఇటు అవసరం లేని ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులు నష్టపోతున్నారు. కాగా కంపెనీల దోపిడీని అరికట్టాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నెపాన్ని ఒకరిపై మరొకరు నెట్టుకొని అంతిమంగా రైతులకు అన్యాయం చేస్తున్నాయి. ఎరువుల వ్యవహారం కేంద్రం పరిధిలోకొస్తుంది. కంపెనీలకు కేంద్రమే సబ్సిడీలు చెల్లిస్తుంది. అలాంటప్పుడు ప్రైవేటు డీలర్ల రవాణాకు అయ్యే ఖర్చులు సైతం కంపెనీలకు ఇచ్చే సబ్సిడీలతో ముడిపడే ఉంటాయి. కానీ కంపెనీలు రవాణా ఛార్జీలను పెట్టుకోకపోయినా కేంద్రం పట్టించుకోవట్లేదు. ప్రైవేటు కంపెనీలే కాదు కేంద్ర ప్రభుత్వరంగంలోని క్రిభ్‌కో వంటి సంస్థలు సైతం యూరియాను డీలర్ వద్దకు చేర్చేందుకయ్యే రవాణా ఛార్జీలను పెట్టుకోవట్లేదు. ఎన్‌ఎఫ్‌సిఎల్, క్రిభ్‌కో, సిఐఎల్, ఎన్‌ఎఫ్‌ఎల్, నర్మద, ఐపిఎల్, ఆర్‌సిఎఫ్ కంపెనీలు ట్రాన్స్‌పోర్టును పెట్టుకోవట్లేదు. ఎంఎఫ్‌ఎల్, ఎంసిఎఫ్, జవారీ, ఇఫ్‌కో కంపెనీలు ట్రాన్స్‌పోర్టు పెట్టుకుంటున్నాయి. రవాణాను పెట్టుకోని కంపెనీల వైఖరిపై కేంద్రం చోద్యం చూస్తోంది. పైగా కంపెనీలతో మాట్లాడాల్సింది రాష్ట్ర ప్రభుత్వమేనని తప్పించుకుంటోంది. కేంద్ర బాధ్యతా రాహిత్యంపై నోరు మెదపని రాష్ట్రం, ఎంఆర్‌పి ఉల్లంఘనులపై కేసులు నమోదు చేస్తామని, లైసెన్సులు రద్దు చేస్తామని చెబుతోంది. సమస్యను పరిష్కరించకుండా తమపై పడటమేంటని ప్రైవేటు డీలర్లు గగ్గోలు పెడుతున్నారు. మార్క్‌ఫెడ్ నుంచి పిఎసిఎస్‌లు, డిసిఎంఎస్‌లకు లిఫ్టింగ్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం తన ఖజానా నుంచి భరిస్తుండటంతో ఎరువుల కంపెనీలు ట్రాన్స్‌పోర్ట్‌ను పెట్టుకోకపోయినా అక్కడ ఎంఆర్‌పి అమలవుతోంది. ప్రైవేటు డీలర్ల దగ్గరకొచ్చేసరికి కంపెనీల నుంచి రవాణా ఛార్జీలను రాబట్టేందుకు ప్రయత్నించకుండా ఎంఆర్‌పి అమలు చేయాలనడంపై డీలర్ల సంఘాలు తప్పుబడుతున్నాయి. యూరియా కావాలంటే ఇతర ఉత్పత్తులు కొనాలనే కంపెనీల షరతుపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల కోణంలో ఆలోచించట్లేదంటున్నాయి

## కరోనాతో ప్రసవ వేదన

తిరుపతి, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)ఓ వైపు కరోనా అందరినీ భయభ్రాంతులకు గురిచేస్తుంటే... మరోవైపు గర్భిణులు, బాలింతలకు వైద్యసేవలు సరిగ్గా అందడం లేదు. కరోనా కాలం వీరిని ప్రసవ వేదనకు గురిచేస్తోంది. ప్రభుత్వ వైద్యులు కరోనా విధుల్లో ఉండటంతో తీవ్ర అవస్థలు పడుతున్న గర్భిణుల, బాలింతల ఆవేదన వర్ణణాతీతం. వీరికి సంబంధించిన వైద్యసేవలు ఐదు నెలలుగా స్తంభించిపోయాయి. ముఖ్యంగా ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ప్రసవ మహిళలకు కనీస వైద్యసేవలు అందలేదని తెలుస్తోంది. నవజాత శిశువులకు ఇచ్చే టీకాలు, గర్భిణులకు వైద్యపరీక్షలు గణనీయంగా తగ్గాయి. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య దారుణంగా పడిపోయింది. రాష్ట్రంలో గర్భిణులకు ఆరోగ్య, సేవలు, పోషకాహార పంపిణీ, టీకాలు వంటివి అందజేయడంలో అంగన్వాడీ వ్యవస్థ కీలకపాత్ర పోషిస్తుంది. ఇందులో ఆశా వర్కర్లు, నర్సులు, ఎఎన్ఎంలు పాత్ర చాలా ముఖ్యమైంది. రాష్ట్రంలో 55,607 అంగన్వాడీ కేంద్రాల్లో 30,16,867 మంది గర్భిణులు, బాలింతలు నమోదై ఉన్నారు. లాక్‌డౌన్ కాలంలో పిహెచ్‌సి, సిహెచ్‌సిలో వైద్యసేవలు 90 శాతం నిలిచిపోవడంతో గర్భిణులకు, బాలింతలకు నిర్వహించాల్సిన వైద్యపరీక్షలు, ఇంజెక్షన్లు, టీకాలు, మందులు సంపూర్ణంగా అందలేదు. లాక్‌డౌన్‌లో ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు సైతం తగ్గాయి. గతేడాది ఏప్రిల్, మే, జూన్ నెలల మధ్య ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య 8.2 లక్షలు కాగా ఈ ఏడాది అదే కాలానికి 3.3 లక్షలకు తగ్గింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుమారు పది లక్షల మంది రిజిష్టర్ చేసుకున్నారని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. దీన్ని బట్టి దాదాపు 6.7 లక్షల మంది ప్రభుత్వ వైద్య సేవలకు దూరమయ్యారని తెలుస్తుంది. ప్రభుత్వాస్పత్రులు, వైద్యులు కరోనా విధుల్లో ఉండటం, గర్భిణులు కూడా కరోనా కాలంలో ఆస్పత్రులకు రావడానికి భయపడటం వల్లే ఆస్పత్రుల్లో ప్రసవాలు తగ్గినట్లు వైద్యులు చెబుతున్నారు. శిశువుకు రెండు, మూడు దఫాలుగా పలు టీకాలు వేయాల్సి ఉంటుంది. శిశువు పుట్టిన మూడో రోజునే బిసిజి జీరో డోస్ కచ్చితంగా ఇవ్వాలి. లాక్‌డౌన్ వల్ల వ్యాక్సిన్లు కేవలం 30 నుంచి 35 శాతం శిశువులు మాత్రమే పొందగలిగారు. గతేడాది పోలియో వ్యాక్సిన్ బర్త్‌డోస్ 16.5 లక్షల మంది శిశువులకు ఇచ్చారు. ఈసారి ఈ వ్యాక్సిన్ ఆరు నెలల కాలానికి గాను 5.9 లక్షల మందికి మాత్రమే అందింది. గతేడాది ఏప్రిల్, మే, జూన్‌లలో 32 లక్షల మంది గర్భిణులు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిజిష్టర్ చేసుకున్నారు.

ఈ ఏడాది ఏప్రిల్, మే, జూన్‌లలో వారి సంఖ్య 22 లక్షలకు పడిపోయింది. నాలుగుసార్లు వైద్యుడి సమక్షంలో వైద్యపరీక్షలు చేయించుకున్న గర్భిణులు నాలుగు లక్షల మంది ఉన్నారు. ఆపరేషన్ కోతలు, ఇతర కారణాలతో శరీరంలో ఇన్ఫెక్షన్ రాకుండా కాపాడేది యాంటి టెటానస్ ఇంజెక్షన్. దీన్ని రెండు దఫాలుగా ఇస్తారు. ఇది కేవలం 1.5 లక్షల మందికి మాత్రమే అందింది. రాష్ట్రంలో 50 శాతం గర్భిణులు పోషకాహార సమస్యను ఎదుర్కొంటున్నారని తాజాగా ప్రభుత్వమే అంచనా వేసింది. వీరు రక్తహీనత నుంచి బయటపడటానికి ఐరన్ ట్యాబ్లెట్స్, ఫోలిక్ యాసిడ్ (బి కాంప్లెక్స్ విటమిన్లు) ట్యాబ్లెట్స్ ఇస్తుంటారు. గతేడాది 38 లక్షల మంది గర్భిణులకు ఈ మందులు అందజేయగా, లాక్‌డౌన్ వేళ 7.6 లక్షల మందికి ఇచ్చారు. కరోనా వ్యాప్తితో సరైన మందులు, ఇంజెక్షన్లు అందకపోవడంతో రక్తహీనతతో బాధపడే గర్భిణులు, బాలింతల సంఖ్య పెరిగే అవకాశం ఉందని వైద్యులు అంచనా వేస్తున్నారు. అయితే వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా వీరికి పౌష్టికాహారం అందిస్తామని ప్రభుత్వం చెబుతోంది.

## లోకుల గాంధీ లేని లోటు భర్తీ కష్టం

విజయనగరం, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)ఏపీ బీజేపీ పరిస్థితి అందరికీ తెలిసిందే. కమిట్ మెంట్ తో పనిచేసే నాయకులు కొద్ది మందే ఉన్నారు. ఇక క్యాడర్ కూడా అంతే ఉంది. ఈ పరిస్థితుల్లో సీనియర్లను హై కమాండ్ వరసబెట్టి రాజ్యాంగ బద్ధ పదవులలో నియమిస్తోంది. కొత్తగా పార్టీ విస్తరించడంలేదు. మరి ఉన్న వారితోనే బీజేపీ కథ నడిపిస్తోంది. ఈ నేపథ్యంలో విశాఖ జిల్లాలో కీలక నేత, గిరిజన నాయకుడు లోకుల గాంధీ అకస్మాత్తుగా మరణించడం పార్టీకి తీరని లోటు అంటున్నారు. ఆయన ఐఐటీ పట్టభద్రుడు, ప్రభుత్వ ఉద్యోగం చేసుకుంటూ దర్జాగా ఉండాల్సిన లోకుల గాంధీ బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై చాలా కాలంగా ఆ పార్టీలో పనిచేస్తున్నారు. ఆయన రాష్ట్ర స్థాయిలో కీలకమైన నాయకులలో ఒకరుగా ఉన్నారు. లోకుల గాంధీ విశాఖ ఏజెన్సీలో బీజేపీకి పెద్ద గొంతుకగా ఉన్నారు. సాధారణంగా గిరిజనం బీజేపీకి దూరంగా ఉంటారు. వారి విశ్వాసాలు నమ్మకాలు వేరు, బీజేపీ ఐడియాలజీ వేరు. అటువంటి చోట ఏటికి ఎదురీది బీజేపీ వైపుగా గిరిజనాన్ని తీసుకురావడంతో లోకుల గాంధీ బాగానే విజయవంతం అయ్యారు. ఆయన 2014 ఎన్నికలలో పాడేరు అసెంబ్లీ నుంచి ఆయన పోటీ చేసి 17 వేల పై చిలుకు ఓట్లు బీజేపీకి తెచ్చిపెట్టారు. 2019లోనూ పోటీ చేశారు కానీ జగన్ వేవ్ లో వెనక్కి వెళ్లాల్సి వచ్చింది. అయినా కూడా మన్యంలో పార్టీ విస్తరణకు ఆయన బాగా కృషి చేసిపార్టీ పెద్దల మెప్పు పొందారు. బీజేపీ పరిస్థితి చూస్తే వరసగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విశాఖ ఏజెన్సీని మొత్తం దక్షతగా చూసుకునే గాంధీ లేని లోటు తీరనిది అని పార్టీ నేతలు అంటున్నారు. ఆయన అంతిమ యాత్రకు రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ డియోధర్, రాజ్య సభ ఎంపీ జీవీఎల్ నరసింహారావు వంటి వారు వచ్చారు అంటేనే బీజేపీ ఎంతలా తల్లడిల్లుతోందో అర్థమవుతోంది. బీజేపీకి మైదాన ప్రాంతంలోనే ఇపుడు గట్టి నేతలు లేరు. ఇక ఏజెన్సీలో ఉన్న వారు కూడా కనుమరుగు అయితే ఎలా అన్నదే కమలనాధులను కలవరపెడుతున్న అంశం. ఎస్టీ ఎస్సీ వర్గాలు మొదట కాంగ్రెస్, ఇపుడు వైఎస్సార్ కాంగ్రెస్ కే మద్దతుగా ఉంటున్నాయి. టీడీపీ సైతం వారి మన్ననలు పొందడంలో విఫలం అవుతోంది. ఈ నేపధ్యంలో బీజేపీది ఏజెన్సీలో అలుపెరగని పోరాటమనే చెప్పాలి. కానీ నిత్యం ప్రజా సమస్యల మీద తిరిగే విషయంలో బీజేపీ నేతలకు సరిసాటి ఎవరూ రారు. మిగిలిన పార్టీల వారంతా విశాఖలో మకాం పెట్టి చుట్టపు చూపుగా ఏజెన్సీకి వెళ్తారు. కానీ లోకుల గాంధీ లాంటి వారు తాము పుట్టిన ప్రాంతంలోనే ఉంటూ గిరిజనుల కష్టసుఖాలను కలసి అనుభవిస్తున్న వారు. అందుకే వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులకు సాధారణ గిరిజనులు బలి అయినట్లే లోకుల గాంధీ కూడా బలి అయ్యారు. ఇదొక్కటి చాలు ఆయన అసలైన గిరిజన నేత అని చెప్పడానికి. మొత్తానికి సోము వీర్రాజు టీమ్ లో చురుకైన నేతగా ఉన్న గాంధీ వంటి వారు మృత్యువాత పడడం బీజేపీకి షాక్ గా మారింది.

## ఎడతెరిపిలేని వర్షాలు

విశాఖపట్నం దుంబ్రిగుడ మండలంలో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి వర్షాలతో రైతులు ఆనందంగా వ్యక్తం చేస్తున్నారు సోమవారం నుంచి రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వాగులు గడ్డలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి పర్యాటక కేంద్రం చాపరాయి జలపాతం గడ్డాలు వర్షపు వరద నీరు పొంగి ప్రవహిస్తుండడంతో తిలకించడానికి వచ్చిన పర్యాటకులు నిరాశతో వెనుదిరిగారు

## మంత్రివర్గ ప్రక్షాళనకు వేళాయెా

విజయవాడ, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)వైసీపీ అధినేత, ప్రభుత్వ సారథి.. జగన్ త్వరలోనే మంత్రి వర్గ ప్రక్షాళన చేయనున్న విషయం తెలిసిందే. రెండున్నరేళ్ల తర్వాత ప్రభుత్వంలో మంత్రులను మారుస్తానని చెప్పిన.. జగన్.. అనుకున్న విధంగా చేసేందుకు.. రంగం సిద్ధం చేసుకుంటున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు సమయంలోనే జగన్.. తనకు తానుగా విధించిన టైం పిరియడ్.. రెండున్నరేళ్లు. ఈ రెండున్నరేళ్ల తర్వాత మంత్రులను 90 శాతం మారు స్తానని చెప్పారు. ఈ క్రమంలో దాదాపు 20 మంది మంత్రులను ఇంటికి పంపేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కొత్త మొఖాలకు అవకాశం ఇవ్వనున్నారు. అయితే.. ఇప్పుడున్న పరిస్థితిలో ఎవరిని తొలగించాలి ? ఎవరి అవసరం ఉంది ? అనే అంశాలపై.. సీఎం జగన్ భారీగానే కసరత్తు చేస్తున్నారు. ఎందుకంటే.. ఇప్పుడున్న పరిస్థితిలో కొందరు మంత్రులు కీలకంగా మారారు. ఉదాహరణకు.. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని.. ఇలా మరికొందరిని మార్పు చేయడం అంటే.. ఒకింత ఇబ్బందేనని అంటున్నారు పరిశీలకులు. ఈ క్రమంలో పనితీరు ఆధారంగా.. జగన్.. కొందరిని పక్కన పెట్టి మరికొందరికి అవకాశం కల్పించే ఛాన్స్ కనిపిస్తోందని అంటున్నారు. ఇప్పటి వరకు ఉన్న మంత్రుల్లో.. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన హోం మంత్రి మేకతోటి సుచరిత, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన డిప్యూటీ సీఎం కే. నారాయణ స్వామి, కాపు సామాజిక వర్గానికి చెందిన కురసాల కన్నబాబు, వైశ్య సామాజిక వర్గానికి చెందిన దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనితలను పక్కన పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. అదేవిధంగా .. గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీరంగ నాథరాజు, పర్యాటక మంత్రి అవంతి శ్రీనివాస్ సహా కర్నూలుకు చెందిన బీసీ మంత్రి గుమ్మనూరు జయరాం.. వంటి వారిని పక్కన పెట్టే అవకాశం కనిపిస్తోంది. ఈ క్రమంలో ఆయా మంత్రుల పనితీరుపై సీఎం జగన్ ఇంటిలిజెన్స్ నివేదికలు కోరారని.. వాటి ఆధారంగా.. ఆయన నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని.. వైసీపీలో పెద్ద ఎత్తున చర్చ సాగుతుండడం గమనార్హం. దీంతో ఈ విషయం.. ఇటు పార్టీలోను, అటు ప్రభుత్వంలోనూ ఆసక్తిగా మారింది.

## కేకే రాజు రేపటి ఆశాకిరణమా

విశాఖపట్టణం, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)దేవుడు చేసిన మనుషులు, మనుషులు చేసిన దొంగలు అంటూ ఓల్డెన్ డేస్ లో సినిమాలు వచ్చి మంచి హిట్లు కొట్టాయి. సరే అవి సినిమాలు. దానికి దర్శకులు వేరేగా ఉంటారు కానీ ప్రజాస్వామ్యంలో ప్రతినిధులు కావాలి అంటే వారిని జనమే ఎన్నుకోవాలి. ఎన్నికలు వచ్చినపుడు పోటీ చేసినపుడు జగన్ ఆశీర్వదించినపుడు ఎవరైనా ఎమ్మెల్యే, ఎంపీ అవుతారు. కానీ విశాఖలో ఆయన వైసీపీ నేతల చలువతో చాలా ఇంపార్టెంట్ లీడర్ అయిపోయారు. 2019 ఎన్నికలలో ఓడిపోయినా కూడా ఆయనే మా ఎమ్మెల్యే అంటోంది వైసీపీ. అంతే కాదు, వచ్చేసారి కచ్చితంగా గెలుస్తాడు అంటూ రెండున్నరేళ్లకు ముందుగానే జోస్యం చెబుతోంది. ఆయనే కేకే రాజు. నిజానికి కేకే రాజు అన్న ఆయన ఎవరో పాతిక లక్షల మంది విశాఖ నగర వాసులలో మెజారిటీకి తెలియదు. ఆయన 2019 ఎన్నికల వేళ నార్త్ నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేయడంతో ఆ నియోజకవర్గానికి తెలిసింది. ఎమ్మెల్యే అయితే ఇంకా తెలిసేది ఏమో కానీ ఆయన ఓడిపోయారు. మరో వైపు ఆయన ఓడినా నార్త్ ఇంచార్జిగానే ఉన్నారు. ఆయనే అనధికార ఎమ్మెల్యే అని కూడా వైసీపీ హై కమాండ్ డిక్లేర్ చేసేసింది. మరో వైపు చూస్తే ఆయనకు ప్రతిష్టాత్మకమైన నెడ్ క్యాప్ చైర్మన్ పదవిని కూడా కట్టబెట్టింది. దాంతో ఆయన ఇంకా పవర్ ఫుల్ అయ్యారు. ఇక ఆయన పదవీ ప్రమాణ స్వీకార ఘట్టం మంత్రి స్థాయిలో జరిగింది. వైసీపీకి చెందిన ముఖ్యనేతలు మంత్రులు అంతా రెక్కలు కట్టుకుని మరీ వచ్చి అక్కడ వాలిపోయారు. ఇక కే కే రాజే రేపటి విశాఖ ఆశాకిరణం అన్నట్లుగా వైసీపీ నేతలు చెప్పుకొచ్చారు. ఆయన ఈసారి అసెంబ్లీకి రావడం ఖాయం కాబట్టి తాము ఇప్పటి నుంచే ఎమ్మెల్యేగానే చూస్తామంటూ కూడా ప్రకటించేశారు. కే?కే రాజు వంటి నేత విశాఖలో లేనేలేరని కూడా కితాబు ఇచ్చారు. మరో వైపు ఆయన సామాజిక వర్గానికి చెందిన నాయకులు చుట్టూ చేరి ఆయన మరిన్ని ఉన్నత పదవులు అందుకోవాలని దీవించారు. అనగా మినిస్టర్ పదవి అన్న మాట. ఇక చూడబోతే విశాఖలో నామినేటెడ్ పదవులు చాలా మందికి దక్కాయి కానీ రాజు గారి హడావుడి మాత్రం ఎక్కడా లేదని వైసీపీలోనే చర్చ సాగుతోంది. జగన్ కి కే కే రాజు అత్యంత సన్నిహితులు అని మూడు జిల్లాల వైసీపీ నాయకులకు తెలుసు. ఆయన రియల్ ఎస్టేట్ వ్యాపారిగా విశాఖ వచ్చి స్థిరపడ్డారు. ఆయన గోదావరి జిల్లాలకు చెందిన వారు. ఆయనకు వైఎస్సార్ నుంచి కూడా ఆ ఫ్యామిలీతో పరిచయాలు ఉన్నాయని అంటారు. అయితే జగన్ పార్టీ పెట్టిన కొత్తల్లో కూడా ఆయన బయటకు వచ్చి ఆర్భాటం చేయలేదు. కానీ 2019 ఎన్నికలలో మాత్రం జగనే ఆయన్ని బలవంతం పెట్టి ఎమ్మెల్యేగా నామినేషన్ వేయించారు అని చెబుతారు. మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మీద కేవలం మూడు వేల ఓట్ల తేడాతో ఓడినా జగన్ ఆయన్ని చేరదీశారు. తానున్నాను అని గట్టి భరోసా ఇచ్చారు. దీంతో ఆయన జగన్ కి కావాల్సిన మనిషి అని అర్థమైపోయే వైసీపీ బడా నేతలు అంతా ఆయన చుట్టూ తిరుగుతున్నారని అంటున్నారు. మొత్తానికి జనంతో సంబంధం లేకుండా రాజుని ఎమ్మెల్యే చేసిన వైసీపీ నేతలు మంత్రిని కూడా చేస్తారేమో చూడాలి

## గోరంట్ల గేర్ మారుస్తారా..

రాజమండ్రి, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)పార్టీకి రాజీనామా పదవికి రాజీనామా చేసి పారేస్తా అని అధినేత బుజ్జగింపులతో వెనక్కి తగ్గిన రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి జోష్ లో ఉన్నారు. చంద్రబాబు తో భేటీ తరువాత రాజమండ్రి అర్బన్ లో సైతం గోరంట్లకు పట్టు చిక్కినట్లే కనిపిస్తుంది. రెండు నియోజకవర్గాల్లో తన మాటకు విలువ ఇవ్వాలన్నది చిన్నన్న పంతం. దీనికోసం మొత్తానికి పోరాడి అర్బన్ లో హక్కులు సాధించేశారు గోరంట్ల బుచ్చయ్య చౌదరి. తాజాగా ఆయన చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు తూర్పు టిడిపి లో హాట్ టాపిక్ అయ్యాయి. అధిష్టానం ఆశీస్సులతో అమరావతి నుంచి రాజమండ్రి వచ్చాక గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్వరం మారింది. కొన్ని సంవత్సరాలుగా రాజమండ్రి అర్బన్ లో బుచ్చయ్య హడావిడి పెద్దగా ఉండేది కాదు. ఆ విధంగా చేసిన మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కుటుంబాన్ని ఇన్నాళ్ళకు నేరుగా టార్గెట్ చేయడం మొదలు పెట్టారు గోరంట్ల బుచ్చయ్య చౌదరి. పార్టీ కార్యాలయాన్ని రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని తన ఇంట్లో పెట్టడాన్ని బుచ్చయ్య తప్పుపట్టారు. తెలుగుదేశం పార్టీ లో ఈ విధమైన పోకడలు నష్టం తెస్తున్నాయని ఇప్పటికైనా ఆ విధానం వారు మార్చుకోవాలని డిమాండ్ చేశారు ఆయన. ఎంతటి బలమైన శత్రువు ను అయినా తన వాగ్ధాటి తోను, రాజకీయ అనుభవంతో ధీటుగా ఎదుర్కొంటారు గోరంట్ల బుచ్చయ్య చౌదరి. 39 ఇయర్స్ పొలిటికల్ ఇండస్ట్రీ లో ఉన్న ఆయన గత రెండున్నరేళ్లుగా సొంత పార్టీలో నిరాదరణకు ముఖ్యంగా తాను పెంచి పోషించిన రాజమండ్రి అర్బన్ లో అనామకులే అయిపోయారు. ఇది ఇక ఉపేక్షించి లాభం లేదనుకునే అధిష్టానం తో అమీ తుమీ తేల్చుకునేందుకు ఢీ కొట్టేశారు గోరంట్ల బుచ్చయ్య చౌదరి. ముఖ్యంగా స్థానిక రాజకీయాల నేపథ్యంలో తన ఆధిపత్యం కనీసం రాజమండ్రి లో కూడా లేకుండా పోవడంతో ఒక్కసారి తన సంచలన ప్రకటనతో ప్రకంపనలు సృష్టించారు.

# రఘురామ సోర్సుపై ఆరా......



ఏలూరు, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)దేశంలో సీబీఐ ఉంది. రాష్ట్రాలలో పోలీస్ యంత్రాంగం ఉంది. అంతే కాకుండా సీఐడీ విభాగం కూడా ఉంది. ఇలా అనేక దర్యాప్తు ఏజెన్సీలు ఉండగా బాధిత జనం వేటికీ తమ గోడు చెప్పుకోకుండా నేరుగా ఒక ఎంపీకి ఫిర్యాదులు చేస్తున్నారు అంటే అది ఆశ్చర్యమే. దానికి మించి ఆయన ఒక్కరే పవర్ ఫుల్ అని భావిస్తున్నారా అన్న డౌట్లు వస్తాయి. ఆయన ఎవరో కాదు వైసీపీ రెబెల్ ఎంపీ రఘురామ కృష్ణరాజు. ఆయన తాజాగా మాట్లాడుతూ విశాఖకు సంబంధించిన అన్ని విషయాలూ తనకు తెలుసు అన్నారు. అంతవరకూ బాగానే ఉంది. అక్కడ జరుగుతున్న భూ కబ్జాలు, అవినీతి, అక్రమాల మీద కూడా తనకు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ఇక్కడే ఎవరైనా విస్తుపోవాల్సిన విషయం ఉంది.రఘురామ కృష్ణరాజు అంటే జగన్ కి పక్కా యాంటీ అని అందరికీ తెలుసు. ఇక ఆయన తెల్లారిలేస్తే ఢిల్లీ నుంచి మీడియా మీటింగులు పెట్టి మరీ వైసీపీ సర్కార్ ని, జగన్ ని బాగా విమర్శిస్తారని కూడా తెలుసు. అందుకేనా ఆయన ద్వారా ఇలాంటి ఆరోపణలు చేయించాలని ఫిర్యాదులు చేస్తున్నారు అన్నదే ఇక్కడ ప్రశ్న. మరి తమ చేతికి మట్టి అంటకుండా వైసీపీ నుంచే నెగ్గిన ఎంపీ రఘురామ కృష్ణరాజు ద్వారా ఆరోపణలు చేయిస్తే బలం చేకూరుతుందని ఏ రాజకీయం చెప్పిందో కానీ ఆ రాజకీయ నేతలే రఘురామకు ఫిర్యాదులు చేస్తున్నారు అనుకోవాలి. లేకపోతే ఎక్కడో ఢిల్లీలో ఉన్న రఘురామ కృష్ణరాజుకు విశాఖ గల్లీ విషయాలు ఎలా తెలుస్తాయి అన్నదే కదా చర్చ.ఇక్కడ మరో విషయం కూడా వుంది. రఘురామ కృష్ణరాజుకు అందరూ మిత్రులే అన్నట్లుగా పరిస్థితి ఉంది. వైసీపీలో కూడా విజయసాయిరెడ్డి అంటే పడని వారు కూడా ఆయనకు ఫిర్యాదు చేసినా చేస్తారు అంటున్నారు. ఇక తెలుగుదేశం అయితే సరేసరి. రఘురామణ్ణి భుజానా మోస్తోందని ప్రచారం ఉంది. ఇతర ప్రతిపక్షాలు కూడా రఘురామ కృష్ణరాజుని విషయంలో సాఫ్ట్ గానే ఉంటున్నాయి. కాబట్టి తాము గల్లీలో ఎంత అరచి గీ పెట్టినా ఫోకస్ కానీ ఇష్యూస్ ఏమైనా ఉంటే వాటిని రఘురామ కృష్ణరాజు నోటి ద్వారా ఒకటికి పదిసార్లు చెప్పిస్తున్నారు అంటున్నారు. దాంతోనే తనకు విశాఖ మీద ప్రతీ రోజూ పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయని రఘురామ కృష్ణరాజు చెప్పగలుగుతున్నారు.రఘురామ కృష్ణరాజు ప్రతీ రోజూ ప్రెస్ మీట్ పెట్టి జగన్ సర్కార్ మీద బండలు వేస్తూంటారు. ఆయనకు ఎక్కడ నుంచి సమాచారం వస్తోంది అన్నది కూడా ఆలోచించాల్సిందే. అయితే ఏపీలో వైసీపీని గట్టిగా ఢీ కొడుతున్న విపక్షాలే ఉప్పు అందిస్తున్నాయని చెబుతున్నారు. ఇక విజయసాయిరెడ్డి విశాఖలో వేలాది ఎకరాలను చెరపట్టారని రఘురామ కృష్ణరాజు ఆరోపిస్తున్నారు అంటే అందులో నింద ఎంత ఉందో నిజం ఎంత ఉందో ప్రభుత్వం కూడా చెక్ చేసుకోవాలి. అలాగే దాని మీద బాధ్యత కలిగిన వైసీపీ నేతలు ఖండించాలి కూడా. లేకపోతే అదే నిజం అని జనం అనుకునే ప్రమాదం కూడా ఉంది. మొత్తానికి ఢిల్లీలో ఉన్న రఘురామ కృష్ణరాజు సీబీఐ ని కూడా మించేసే లెవెల్ లో తయారయ్యారా, తయారు చేశారా అన్నది ప్రజల మాట.

# టీడీపీ వైపు చూస్తున్న వైసీపీ నేతలు

కడప, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)రెడ్ల పార్టీ వైసీపీ, కమ్మల పార్టీ టీడీపీ అని ఎవరు చెప్పారు. కులాల మధ్య పార్టీలను రాజకీయాలను విభజించే అతి తెలివి ఎవరికి పుట్టిందో కానీ అది తప్పు అని చాలాసార్లు రుజువు అయింది. ఎక్కడ లాభం ఉంటుందో అక్కడికి నేతాశ్రీలు చేరుతారు. వైసీపీ వైపు కమ్మలు వచ్చినా టీడీపీ వైపు రెడ్లు పరుగులు తీసినా కూడా అదంతా వారి సొంత స్వార్ధం తప్ప మరోటి కాదు. ఇపుడు చూస్తే జగన్ సొంత జిల్లా కడపలో ఒక రెడ్డి గారు టీడీపీ వైపు మెల్లగా జారాలని చూస్తున్నారు. ఆయనది అసలే జమ్మలమడుగు, ఆయన వైసీపీ రాజకీయాల్లో తాను అట్టడుగు అనుకుంటున్నారుట. అందుకే సైకిల్ ఎక్కేస్తే పోలా అని ఆలోచిస్తున్నారుట.జమ్మలమడుగులో డాక్టర్ సుధీర్ రెడ్డి ఆపరేషన్ స్పీడ్ గా సాగుతోంది. ఆయన వృత్తి వైద్యం, అందుకే ఎక్కడ రోగమున్నా కడిగేస్తూ కట్టు కట్టేస్తూ పోతున్నారు. పైగా ఆయనది కూడా రాజకీయ కుటుంబమే. మాజీ మంత్రి మైసూరారెడ్డి తమ్ముడు కొడుకు కావడమే కాదు, జగన్ అంటే బాగా ఇష్టపడే మనిషి. దాంతో ఆయన్ని కదల్చడం అంటే కష్టసాధ్యమే. గత ఎన్నికల్లో ఆయనకు భారీ మెజారిటీ దక్కింది. దానికి తోడు టీడీపీ నుంచి వైసీపీలోకి దూకినా రామ సుబ్బారెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ దక్కదు. దీంతో ఆయన ఉండలేకపోతున్నారుట. తొందరలోనే సొంత పార్టీ వైపుగా మూటా ముల్లె సర్దేస్తారు అంటున్నారు.ఇక్కడ రామసుబ్బారెడ్డి స్పీడ్ కి ఒక కారణం కూడా ఉంది. జమ్మలమడుగులో బలమైన నేతగా మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి ఉన్నారు. ఆయన బీజేపీలోకి వెళ్ళిపోయినా ఎన్నికల వేళకు తిరిగి టీడీపీ వైపు వచ్చినా వస్తారు. దాంతో ఆయన కంటే ముందే పసుపు శిబిరంలో దూరిపోతే వచ్చే ఎన్నికల్లో టికెట్ కి ఠికానా ఉంటుంది అన్నది రెడ్డి గారి బుర్రలో పాదరసం లాంటి పుట్టిన ఆలోచనట. అందుకే ఆయన ఈ మధ్య వైసీపీ అంటే కస్సుమంటున్నారు. ఆ పార్టీ కార్యక్రమాలకు కూడా వెళ్లడంలేదు. అన్నిటా ఆమడదూరం పాటిస్తున్నారు.ఇక వైసీపీ నేతలు కూడా అదే కోరుకుంటున్నారు. రామసుబ్బారెడ్డి వున్నా పోయినా తమకేమీ లోటు లేదు అనే అంటున్నారు. ఆయన ఏ రోజూ మనస్ఫూర్తిగా పార్టీతో కలసి ప్రయాణించలేదు అంటున్నారు. ఆయన తన వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పాటుపడ్డారని అంటున్నారు. ఇపుడు కూడా టికెట్ దక్కదనే పోతున్నారు తప్ప మరోటి కాదని కూడా తేల్చేస్తున్నారు. ఆయన టీడీపీలో చేరి పోటీ చేసినా మళ్లీ ఇక్కడ గెలిచేది వైసీపీయేనని ఢంకా భజాయిస్తున్నారు. మొత్తానికి జగన్ చేరదీసినా కూడా రామసుబ్బారెడ్డి పసుపు పరవశంతో ఉన్నారు. అందుకే ఆయన వెళ్ళనీ అంటున్నారు. ఇక రెడ్డి గారి జంపింగ్ కి ముహూర్తమే తరువాయి అని కూడా చెబుతున్నారు.

## వెంకటగిరి బాలికల పాఠశాలలో కరోనా

నెల్లూరు సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్) నెల్లూరు జిల్లా వెంకటగిరి బాలికల గురుకుల రెసిడెన్షియల్ లో నలుగురు కరోనా పాజిటివ్ నమోదయింది. వెంకటగిరి బాలికల గురుకుల రెసిడెన్షియల్ లో నలుగురు విద్యార్థినిలకు కరోనా పాజిటివ్ రావడంతో ఒక్కసారి గా విద్యార్థుల్లో ఆందోళన మొదలైంది. బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినిలు మరో ఒకరికి ఎంతమందికి కరోనా సోకే ప్రమాదం వాటిల్లుతుందని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, అక్కడ పనిచేస్తున్న స్టాఫ్ చర్చించుకుంటూ చర్చనీయంగా మారిందివెంకటగిరి బాలికల గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం నాడు మెడికల్ క్యాంపు కరోనా టెస్ట్ నిర్వహించగా నలుగురు విద్యార్థులకు పాజిటివ్ రిపోర్టర్ రాగా అప్రమత్తమైన ఆరోగ్య సిబ్బంది,మండల తాసిల్దార్ ఆదిశేషయ్య మండలం విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు పాఠశాలను పరిశీలించి విద్యార్థులను గూడూరు కోవిడ్ కేంద్రాలకు పంపిస్తున్నట్లు మండల తాసిల్దార్ ఆదిశేషయ్య అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు

## జగన్ పాలన రివర్స్ పాలన

తిరుపతి సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)జగన్ రెడ్డి పాలన అంతా నా ఇష్టం అన్న విధంగా సాగుతోంది. వైసిపి ప్రజాప్రతినిధులు రాష్ట్రాన్ని దోచేస్తున్నారు. వైసిపి ప్రభుత్వం ప్రమాదకరంగా మారిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆరోపించారు. జగన్ పాలన రివర్స్ పాలన. ప్రభుత్వంతో ఒప్పందం అంటేనే కాంట్రాక్టర్లు భయపడి పోతున్నారు. ఏపీలో రోడ్ల పరిస్థితి అస్తవ్యస్తంగా తయారైంది. గత రెండు సంవత్సరాల్లో రోడ్లు వేసిన కాంట్రాక్టర్లకు డబ్బులు ఎందుకు చెల్లించ లేదు. సిఎం ప్రమాణ స్వీకార మహోత్సవంలో జగన్ చెప్పిందొకటి..చేసేదిమరొకటి. అర్హులైన వారి పెన్షన్లను ఎందుకు రద్దు చేశారు..? విద్యుత్ ఛార్జీల పెంపుపై ఈ నెల 9న విజయవాడలో అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం. విద్యుత్ ఛార్జీల పెంపు, రోడ్ల దుస్థితి, పెన్షన్ రద్దుపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతాని అన్నారు.పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రించడంలో ఏపి ప్రభుత్వం విఫలమైంది. కేంద్రం తానా అంటే తందానా అంటూ భయంతో తిరుగుతున్న వ్యక్తి జగన్. విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ఈనెల 14వతేదీన అనంతపురంలో పాదయాత్ర ప్రారంభించి విశాఖలో పూర్తి చేస్తాం. ఈ నెల 21న విశాఖలో విశాఖ ఉక్కుపై భారీ బహిరంగసభ నిర్వహిస్తామని అన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు ఈరోజు ఉదయం నైవేద్య విరామ సమయంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బాయ్స్ హీరోయిన్ మిత్రశర్మ తదితరులు స్వామివారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు అధికారులు కలిగే దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు

## రైలు కిందపడి యువకుడి మృతి

తాడేపల్లి సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్గుంటూరు జిల్లా సీతానగరం స్క్రూ బ్రిడ్జి రైల్వే ట్రాక్ దగ్గర ఎన్టీఆర్ కట్ట పైన నివాసముండే సుమారు 22 సంవత్సరాల సాయి అనే యువకుడు ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు.



ఘటనను గమనించిన గార్డ్ రైల్వే పోలీసులు కు సమాచారం ఇచ్చాడు. బండల పాలిష్ పని చేసే సాయి కి ఎవరితోనూ ఎలాంటి వివాదాలు లేవని ఆత్మహత్య ఎందుకు చేసుకున్నాడో అర్థం కావట్లేదు అని తోటి స్నేహితులు తెలిపారు. చేతికంది వచ్చిన కొడుకు అకాల మృతి చెందడంతో కుటుంబసభ్యులు శోక సముద్రంలో మునిగిపోయారు.

## కాలువలో యువతి గల్లంతు

ఏలూరు సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్పశ్చిమ గోదావరి జిల్లా బుట్టాయగూడెం మండలం అటవీప్రాంతంలో వున్న గుబ్బలమంగమ్మ ఆలయం వద్ద కొండవాగులు పొంగుతున్నాయి. ఒక యువతి వాగులో పడి గల్లంతయింది. గుబ్బలమంగమ్మ ఆలయం సమీపంలోని ఎర్ర ఎక్కుడు కాల్వ వరద ఉధృతి కి మోటార్ సైకిల్ నుండి జారిపడి కాలవలోయువతి మనీషా కొట్టుకుపోయింది. ఆమె సోదరుడు, మరో ఇద్దరు యువకులు తృటిలో తప్పించుకున్నారు. రెండు మోటార్ సైకిళ్ళపై మొక్కు తీర్చుకోవడానికి వడానికి గుబ్బలమంగమ్మ ఆలయానికి ఏలూరు కు చెందిన సోదరి, సోదరుడు, ఇద్దరు స్నేహితులు వచ్చారు. కాల్వదాటుతుండగా వెనుక కూర్చునివున్న యువతి. తీ కాల్వలో గల్లంతు అయింది. యువతి గల్లంతు అయిన సమాచారం తెలుసుకుని ఆలయ కమిటీ, బుట్టాయగూడెం పోలీసులు యువతి కోసం గాలిస్తున్నారు.

## శ్రీ మఠంలో ఇన్ఫోసిస్ అధినేత్రి సుధా నారాయణ మూర్తి

మంత్రాలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు ఇన్ఫోసిస్ అధినేత్రి సుధానారాయణ మూర్తి సోమవారంమంత్రాలయం వచ్చారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలుచేశారు. అనంతరం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్ర తీర్థులు శేషవస్త్రం , ఫల, మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం పీఠాధిపతులతో కలిసి నూతనంగా నిర్మించిన హరిదాస మ్యూజియం ను సందర్శించారు. వీరి వెంట మఠం అధికారులు పాల్గొన్నారు.

# చీటర్ అరెస్టు

తిరుపతి సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్) పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఆపై ఉద్యోగమిప్పిస్తానని గొప్పలుచెప్పి ఆన్‌లైన్ మోసాలు, గంజాయి వ్యాపారం చేస్తున్న మాయలోడిని చిత్తూరు పోలీసులు అరెస్టు చేశారు. అతని నుంచి లక్ష విలువైన గంజాయి, రెండు చరవాణులు, 50 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.ఏపీ , తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర సహా మరికొన్ని రాష్ట్రాల్లో యువతులను మోసం చేశాడు. చిత్తూరు సమీప ఎన్ఆర్‌పేటకు చెందిన ఓ యువతి ధైర్యంగా ముందుకొచ్చి ఫిర్యాదు చేయడంతో అతడిని అరెస్టు చేశారు.కొద్దిరోజుల క్రితం ఎన్.ఆర్.పేటకు చెందిన ఓ యువతికి ప్రకాశం జిల్లా అద్దంకి మండలం కొటికల పూడికి చెందిన శ్రీనివాస్ ఫోన్ చేశాడు. మ్యాట్రిమోనియల్ ప్రొఫైల్ చూశానని, నచ్చావని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. కొద్దిరోజులు మాటలు కలిపి తనకు నగదు అవసరమని చెప్పి మదనపల్లెలోని మరో యువతి ఖాతాకు పంపాలని కోరాడు. ఆమె రెండుసార్లు 1.35లక్షలు పంపింది. ఆ మరుసటిరోజు నుంచే అతని చరవాణి పనిచేయక పోవడంతో ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో చిత్తూరు డీఎస్పీ సుధాకరరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని నియమించాం. వచ్చిన ఫిర్యాదు ఆధారంగా మదనపల్లె యువతి ఖాతాను పరిశీలించగా ఆమె సైతం అతడి ఖాతాకు 7లక్షలు పంపినట్లు తేలింది. అతడు హైదరాబాద్, వైజాగ్, చెన్నై, బెంగళూరు, పుణె, ఇతర ప్రాంతాలకు చెందిన యువతులను ఇదేవిధంగా మోసం చేసినట్లు గుర్తించాం. ఒంగోలుకు చెందిన మరో యువతితో బ్యాంకులో 27 లక్షలకు లోన్ పెట్టించి, వాటిని తీసుకుని ఉడాయించినట్లు తేలింది. ఇలా మోసాలు చేస్తూ గంజాయి అక్రమరవాణా చేస్తూ తద్వారా వచ్చే నగదును షేర్‌మార్కెట్‌లో పెడుతున్నట్లు ఆధారాలు దొరికాయి. ఆన్‌లైన్ బెట్టింగ్‌లో చాలానగదు పోగొట్టుకుని మళ్లీ మోసాలకు పాల్పడుతున్న అతడిపై ప్రత్యేక బృందం నిఘా పెట్టింది. పక్కా సమాచారంతో చిత్తూరు నగర శివారులోని మురకంబట్టులో తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పద వ్యక్తి నుంచి నాలుగు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని విచారించగా అసలు విషయం వెలుగు చూసింది. శ్రీనివాస్ ఇప్పటివరకు 30మంది యువతులను మోసం చేసి కోట్లలో నగదు కాజేసినట్లు తేలింది. అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్పీ సెంథిల్‌కుమార్ తెలిపారు.

## అవినీతిమయంగా వీఎంఆర్డీయే మాస్టర్ ప్లాన్

విశాఖపట్నం సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)వి.ఎం.ఆర్.డి.ఏ మాస్టర్ ప్లాన్ అవినీతి మయంగా ఉందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ ఆరోపించారు.విశాఖలో మాట్లాడుతూ ఫారెస్ట్ గెస్ట్ హౌస్ నుంచి హనుమంతువాక వరకు రోడ్ ప్రతిపాదులు మాస్టర్ ప్లాన్ లో చేర్చడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు.పెందుర్తి లో గ్రీన్ బెల్ట్ లో కమర్షియల్ కాంప్లెక్స్ వచ్చిందని,రైతులు సాగు చేస్తున్న భూములు గ్రీన్ బెల్ట్ గా మార్చారని అన్నారు.గత వి.ఎం.ఆర్.డి.ఏ కమిషనర్ పై విచారణ జరిపించాలని,గతంలో అవినీతికి పాల్పడిన వాళ్ళకి ఈ ప్రభుత్వం ఉన్నత పదవులు ఇచ్చారని,అవినీతి కి విశ్వరూపం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మారిందని విమర్శించారు.వి.ఎం.ఆర్.డి.ఏ చరిత్రలోనే అత్యంత అవినీతి జరిగిందని,16 వేలకు పైగా అభ్యంతరాలు వస్తే వాటిని ఎందుకు పరిగణంలోకి తీసుకోవడం లేదని నిలదీశారు.రిజర్వ్ ఫారెస్ట్ లో అడ్డగోలుగా రోడ్ ఎలా వేస్తారని,విశాఖ లో అక్రమాలపై విజయసాయి రెడ్డి ప్రకటించిన టోల్ ఫ్రీ నెంబర్ ను బహిర్గతం చెయ్యాలన్నారు.వి.ఎం.ఆర్.డి.ఏ మాస్టర్ ప్లాన్ ను రద్దు చేసి ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

## చవితి నిబంధనలు దారుణం

పాలకొల్లు సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గణేశ్ ఉత్సవాలపై తీసుకొన్ననిర్ణయం దారుణమని అన్నారు. బార్లకు స్కూళ్లకు బహిరంగ సమావేశాలకు లేని కోవిడ్ నిబంధనలు ఎందుకని ప్రశ్నించారు. హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో చేసుకునే మొదటి పండుగ వినాయక చవితికి నిభంధనలు పెట్టడం దారుణమని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల్లో లేని నిబంధనలు మన రాష్ట్రంలో పెట్టడం విడ్డురంగా వుందని ఇప్పటికైనా ప్రభుత్వం గణేష్ వుస్తవాలకు అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా ఈనెల పదో తారీఖున కోవిడ్ నిబంధనలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి జగన్మోహన్రెడ్డికి లేఖ రాసినట్లు తెలిపారు .

# కట్టమంచి అరుణ వారి కుటుంబ సభ్యుల నుంచి రక్షణ కల్పించాలి

### బాధితురాలు కె .మాధవి

నెల్లూరు సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్) స్థానిక బోడి గాడితోట వాస్తవ్యులు కట్టమంచి అరుణ వారి కుటుంబ సభ్యుల నుంచి, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని బాధితురాలు కోడూరు మాధవి పేర్కొన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ నందు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డాక్టర్ బాల కోటేశ్వరరావు కుటుంబానికి ఉంటున్నాడనే కక్షసాధింపు చర్యల్లో భాగంగా తన భర్త అయిన కోడూరు మనోహర్ రెడ్డిని, ఈ నెల 4న శనివారం కట్టమంచి అరుణ ,నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ దగ్గర నిలేసి అసభ్య పదజాలంతో తిడుతూ, చేతికందిన రాళ్ల తోటి, చెప్పుతో కొట్టిన విషయం విధితమే అన్నారు. అదే రోజు కట్టమంచి అరుణ, చిన్న, దిలీప్ లతోపాటు ఆమె తల్లి మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులతో, స్థానిక అరవింద నగర్ ప్రాంతంలో ఉన్న తమ ఇంటి పై మూకుమ్మడిగా దాడి చేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా తమ 14 కుమార్తె పై పడి కాళ్లతో చేతులతో దాడి చేశారని పేర్కొన్నారు. ఈ దాడిలో నా కుమార్తెకు కుడి చేతిపై గాయం కాగా, ఒళ్లంతా రక్తసిక్తమైయిందన్నారు. ఇంతటితో ఆగకుండా తన హ్యాండ్ బ్యాగ్ లాక్కొని అందులో ఉన్న లక్ష రూపాయల నగదు అరుణ తీసుకుందని ఆరోపించారు. ఈ విషయమై పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో సంబంధిత ఆధారాలన్నీ కలిగి ఉన్న సెల్ ఫోను వారి వద్ద ఉండిపోవడంతో, మంగళవారం నాయకుల సమావేశం నిర్వహించవలసి వచ్చిందని తెలిపారు. డాక్టర్ బాల కోటేశ్వరరావు ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న విజయ సాధన మెడికల్ షాపులో లో మేనేజర్ గా పని చేస్తున్నారని తెలియజేశారు. ఈ క్రమంలో డాక్టర్ బాల కోటేశ్వరరావు కుటుంబముతో సన్నిహిత సంబంధాలు నా భర్త మనోహర్ రెడ్డి కలిగి ఉన్నాడని, అనేకమార్లు అక్కడ నుండి బయటికి వచ్చేయమని కట్టమంచి అరుణ ఫోన్లో బెదిరించే దని తెలిపారు. ఈ విషయమై మాట్లాడేందుకు నా భర్తను నారాయణ కాలేజ్ వద్దకు పిలిసి ప్రణాళిక ప్రకారమే కొట్టిందని, ఈ క్రమంలో తన భర్త మనోహర్ రెడ్డి కూడా ఆమెపై చేసుకోవాల్సి వచ్చిందని తన ఆవేదన వ్యక్తపరిచారు. అంతటితో ఆగకుండా కట్టమంచి అరుణ తన సహజ నటనతో తన ఇంటి పైకి దాడి చేయడం ఏంటని ప్రశ్నించారు. చివరగా అరుణ వెళుతూ వెళుతూ నీ సంగతి, నీ మొగుడు సంగతి చూస్తానని వేలెత్తి చూపించిందని చెప్పారు. ఈ విషయమై అధికారులు స్పందించి కట్టమంచి అరుణ ఆమె అనుచరుల నుంచి మా కుటుంబానికి రక్షణ కల్పించాల్సిందిగా కోరారు.

## పూరి గుడిసెను కూల్చివేసిన అధికారులు

### ఆత్మహత్యాయత్నం చేసిన వృద్ధ దంపతులు

కుప్పం సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్)చిత్తూరు జిల్లా కుప్పం మండలం రాజీవ్ కాలనీ వద్ద 50 సంవత్సరాలుగా నివాసముంటున్న పూరి గుడిసెనుఅధికారులు పడగొట్టేసారు. 2016 లో ఇచ్చిన ఎన్టీఆర్ గృహాలను పడగొట్టేందుకు అధికారులు యత్నం చేసారు సమాచారం ఇవ్వకుండా ఒక్క సరిగా జేసీబీ యంత్రాలతో ఇల్లు పడగట్టేందుకు రావడంతో ప్రజలు అయోమయంలో పడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఎన్టీఆర్ ఇల్లును పడగొట్టేందుకు రావడంతో కమలమ్మ ఆత్మహత్యకు ప్రయత్నించింది. చెరువులో ఇళ్లను నిర్మించారని అది పూర్తిగా చేరువుకి సంబంధించినదిగా అధికారులు చెపుతున్నారు. వర్షం పడుతున్నది. ఎక్కడికిపోలేమని కొని రోజులు సమయం ఇవ్వాలని వృద్ధ దంపతులు కొరారు. ససేమిరా అన్న అధికారులు జేసీబీతో పెంకుటిల్లుని పురేగుడిశెను పడగొట్టేసారు. పెద్దపెద్ద వాళ్ళు ఎన్నో భూములు కబ్జా చేసిన పట్టించుకోని అధికారులు తమలాంటి పేదవారిమీద ప్రతాపం చూపడం దారుణమని వారు బోరున విలపించారు. వారి ఆత్మహత్యను ట్టుపక్కల ప్రజలు అడ్డుకున్నారు.

# ఆసియాలో అతి పెద్ద విస్తీర్ణం గలది ఎస్ వి జూలాజికల్ పార్క్

### పురాణ, ఇతిహాసాల మేరకు ఇక్కడి జంతువుల విశిష్టత ఏర్పాటు

### ఎస్. వి. జూ పార్క్ అడాప్షన్ స్కీమ్ కు సహకారం అందించండి

### - ఎం హేమశైలజ

తిరుపతి, సెప్టెంబర్ 7, (న్యూస్ పల్స్ శ్రీ వెంకటేశ్వర జూలాజికల్ పార్క్ ఆసియా ఖండం లోనే అతి పెద్దదని, 1247 హెక్టార్ల విస్తీర్ణం లో రూపుదిద్దుకొని 10,087 సంఖ్య గలిగి జంతువులు , పక్షులు , జలచరులు వంటివి వున్నాయని క్యురేటర్ ఎం. హేమశైలజ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక జూ పార్కు లో క్యురేటర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి జూ ప్రాముఖ్యతను వివరించారు. క్యురేటర్ వివరిస్తూ ప్రపంచంలోనే భారత సంస్కృతి మేరకు పురాణ, ఇతిహాసాల ప్రాముఖ్యతతో ఇక్కడ కిష్కింద, మారీచా, ఐరావత వనాల పేరుతో జంతువుల సంరక్షణ ఏర్పాటు చేశామని తెలిపారు. పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుత బాల బాలికలకు జంతువుల ప్రాముఖ్యత తెలిపేలా చేయాలని, జంతు ప్రేమికులు కావాలని అప్పుడే మరింత విజ్ఞానం వారిలో చిన్న వయస్సులోనే పెంపొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. 1993లో అప్పటి ముఖ్య మంత్రి ఎన్. టి. ఆర్. శంఖు స్థాపన, 1997 లో ముఖ్య మంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి ప్రారంభించారని అన్నారు. ప్రత్యేకతలు : లైన్ సఫారి : అడవి లో సంచరించే క్రూర జంతువులను మనం దగ్గర నుండే చూసే విధంగా లైన్ సఫారి ఉంటుందని, మనం లైన్ సఫారీ వాహనంలో ఎంక్లోజర్ లో వుండి చూస్తూ జంతువులను స్వేచ్ఛగా అడవిలో తిరిగే విధంగా ఉంటుందని తెలిపారు. చిన్న పిల్లలకు కుటుంబ సమేతంగా వీక్షించే అవకాశం ఉంటుందని, అటవీ ప్రకృతిని అందాలు చూడటానికి వీలుంటుంది. ఎంక్లోజర్స్ : ఎస్.వి. జూ పార్క్ లో ప్రస్తుతం 41 ఎంక్లోజర్స్లో అడవి జంతువులు వున్నాయని, అనిమల్ యాక్ట్ మేరకు జంతువులు హాని చేయడం, బందించడం ఉండరాదని, సర్కస్ లో వున్న జంతువుల చట్టం మేరకు ఇక్కడకి తరలించి స్వేచ్ఛగా వుండేలా చూడటమే. అనిమల్ రేస్క్యు సెంటర్ :దేశంలోనే అతి కొద్ది సెంటర్లు వున్నాయని, అందులో ఎస్.వి. జూ పార్క్ లో ఏర్పాటు వుందని, అడవి జతువులకు ప్రమాదం జరిగినపుడు, వాటికి వైద్యం అందించడానికి ఈ సెంటర్ ఉపయోగిస్తున్నారు. వాక్షనల్ హౌస్ : దీని ప్రత్యేకత రాత్రి సంచరించే జంతువులను సందర్శకులు పగలు చూడటానికి టిటిడి సహకారంతో వాక్షనల్ హౌస్ నిర్మాణం జరుగుతున్నది, ఈ భవనంలో ర్రాత్రి అనుభూతి ఉంటుందని, త్వరలో ప్రారంభం కానున్నది. అడాప్షన్ ప్రోగ్రాం : గత సంవత్సరం కోవిడ్ -19 కారణంగా 8 నెలలు, ఈ సంవత్సరం మరో 2 నెలలు జూ పార్కు సందర్శనలు నిలిపి వేయడంతో దాదాపు రూ. 6 కోట్లు ఆదాయం కోల్పోయామని తెలిపారు. గత సంవత్సరం దత్తత కార్యక్రమం ప్రవేశపెట్టామని ఎందరో ఆదరిస్తున్నారని, జంతువుల దత్తత కోసం ఎంతైనా బ్యాంకు ఖాతాకు జమ చేయవచ్చని, రూ. 25,000/- అందించిన దాతల పేర్లు సంబందిత ఎంక్లోజర్ వద్ద ప్రదర్శిస్తున్నామని తెలిపారు . సందర్శకుల సౌకర్యాలు: ప్రతి మంగళవారం సెలవు దినం గా ఉంటుందని కోవిడ్ -19 నిబంధనల మేరకు సందర్శకుల అనుమతిస్తున్నామని , సందర్శకుల కార్లను అనుమతి తో పాటు , జూ పార్కు లోనే సైకిళ్ళు, బ్యాటరీ సైకిళ్ళు, బ్యాటరీ వాహనాలు, సఫారీ వాహనాలు అందుబాటులో ఉంచామని తెలిపారు . మన రాష్ట్రంలోని జూ పార్కులు రెండు మాత్రమే ఉన్నాయని ఒకటి విశాఖ, మరొకటి తిరుపతిలో ఉందని తెలిపారు. యాత్రికులు, స్థానికులు ఆదరించాలని, తరచూ సందర్శించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రెస్ మీట్ లో డి.ఎఫ్.ఓ. మాధవరావు, ఎ.సి.ఎఫ్.ధనరాజ్ , ఎద్యుకేషన్ ఆఫీసర్ దీపక్, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు .

## కరెంటు పెట్టుకుంటేనే కాదు-వాడుకుంటున్న షాక్ కొడుతుంది

### జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల

నెల్లూరు ట్రూ అప్ చార్జీల పేరిట ప్రభుత్వ అక్రమ వసూళ్ళను వ్యతిరేకిస్తూ నెల్లూరు జిల్లా జనసేన పార్టీ తరపున కరెంట్ ఆఫీస్ నందు ధర్నా చేసి,అక్కడున్న ఎస్.ఈ కి జనసేన నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల మాట్లాడుతూ సామాన్యులు బతకడమే కష్టంగా ఉన్న ఈ కరోనా సమయంలో ట్రూ అప్ సర్దుబాటు చార్జీల పేరుతో డిస్కంల నష్టాన్ని ప్రజలపై మోపడం సరికాదన్నారు .గత ప్రభుత్వాలు ,ఇప్పుడున్న ప్రభుత్వం చేసిన తప్పులకు సామాన్యులు బాధ్యత వహించాలా అని ప్రశ్నించారు. చంద్రబాబు హయంలో సర్ధుబాటు ఛార్జీలను జగన్ తప్పుబట్టారు.ఆయన అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచనని చెప్పారు,కానీ ఈ రెండున్నారేళ్ళలో 5 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారు.దీనితోపాటు రకరకాల పేర్లతో చార్జీలు వసూలు చేస్తున్నారు అని తన ఆవేదన వ్యక్తపరిచారు.జగన్ అన్న పాలన సామాన్యుల ఇళ్ళల్లో జరుగుబాటు లేని పాలన గా మారిందన్నారు.ఈ సర్దుబాటు ట్రూ అప్ చార్జీల వల్ల సామాన్యులకు 40% కంటే ఎక్కువ కరెంట్ చార్జీలు పెరిగిపోయాయి అని అన్నారు.బాడుగ ఇళ్లల్లో ఉన్నవారు అయితే..ఎవరో వాడిన కరెంట్ కు ఇప్పుడు మేము బిల్లులు కట్టాలా అని వాపోతున్నారు అని తెలియజేశారు .విద్యుత్ పంపిణీ సంస్థలు తమ నష్టాన్ని తగ్గించుకునే పద్ధతులు పాటించకుండా, వినియోగదారుల నుండి వసూలు చేయడం చాలా బాధాకరం అన్నారు. నష్టాలకు అసలు కారకులను వదిలేసి, వినియోగదారుల మీద భారం వేయడం అమానుషం అన్నారు.

## మహిళల ను అత్యాచారం చేసిన వారిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### పలు రకాల యూనియన్ నాయకులు డిమాండ్



నంద్యాల సెప్టెంబర్ 7, ( విభారె) : ఢిల్లీలో అత్యాచారం మరియు దారుణ హత్యకు గురైన మహిళా సివిల్ డిఫెన్స్ ఆఫీసర్ సబియా సైఫీ ను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని నంద్యాల చిన్న వ్యాపారస్తుల సంక్షేమ సంఘ కార్యాలయంలో సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఆకుమల్ల రహీం, చిన్న వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్యనారాయణ, మదర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు డి మురళి, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి డి పీ మస్తాన్ వలి, శాంతి సొల్యూషన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిలక ప్రసన్నకుమారి, రాయల్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చిలక సాల్మన్ రాజు, తదితర ప్రజాసంఘాల నాయకులు ఖండించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో పోలీస్ అధికారి అయిన సబియా సైపి గారిని రేప్ చేసి అతి దారుణంగా నరికి అడవిలో పడేయడం హేయమైన చర్య అని , పోలీసు మహిళలకు భద్రత లేకుంటే ఇక సామాన్యుల మహిళలకు, చదువుతున్న యువతులకు ఏ విధంగా భద్రత ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు . సమాజంలో నిత్యం ఏదో ఒకచోట మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకి పెచ్చరిల్లిపోతున్నాయి. కావున విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు మానవ విలువలు,మానవ సంభంధాలు,మరియు దేశభక్తి పైన పట్యంశాలు గా సిలబస్ లు ఏర్పాటుచేయడం వలన భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా జాగ్రత్త పడాలి అని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని దృష్టిలో పెట్టుకుని కఠినమైన చట్టాలు ద్వారా నేరస్తులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. మహిళల కోసం పనిచేస్తున్న అని అంటున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఘోరాలు జరగకుండా నేరస్తులకు కఠినమైన శిక్షలు వేయాలని వారు కోరారు. గతంలో తెలంగాణ రాష్ట్రం లో దిశ అనే అమ్మాయి పైన కూడా ఇదేవిధంగా అత్యా చారం జరిగితే తెలంగాణ పోలీస్ వారు కేవలం వారం రోజుల లోపే నిందితులను పట్టుకొని శిక్షించడం జరిగింది , అదేవిధము? గా ఢిల్లీ పోలీసులు కూడా నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సభ్యులు మౌలాలి, అమీర్ ,షేక్షావలి,కిరణ్, కరిముల్ల తదితరులు పాల్గొన్నారు.

## డోన్ లో చాందిని ఫంక్షన్ హాలు ను పరిశీలించిన ఆర్థిక మంత్రి బుగ్గన

డోన్ సెప్టెంబర్ 7, ( విభారె) :ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చాందిని ఫంక్షన్ హాలు ను పరిశీలించారు, మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ ఆధ్వర్యంలో ఈ



కార్యక్రమంలో ఫంక్షన్ హాలు అభివృద్ధి కార్యక్రమాలుఏవిధంగాజరుగుతున్నాయి అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు, త్వరగా పూర్తి చేయాలి అని మున్సిపల్ కమిషనర్ కె యల్ యన్ రెడ్డిని సూచించారు, మంత్రి బుగ్గన కు జకీర్ గజమాల తో సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో మైనారిటీల నాయకులు అల్లబకాష్, నూర్ బాషా,కోన్సిలర్ సాధిక్, రమణ, కాలేష, రఫీ, అక్బర్, దస్తగిరి, మహమ్మద్, రిటర్డ్ యం ఈ ఓ హనీఫ్,గఫర్, రబ్బానీ, పాల్గొన్నారు

## సిరివెళ్ల మండల కేంద్రాన్ని సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించిన నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



నంద్యాల సెప్టెంబర్ 7, ( విభారె) : సిరివెళ్ల మండల కేంద్రాన్ని సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించిన నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్. మంగళవారం సిరివెళ్ల మండల కేంద్రాన్ని ప్రధాన రహదారులను అంతర్గత రహదారుల ను నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మరియు సిరివెళ్ల తహసీల్దార్ మాధవ . సిరివెళ్ల ఎంపీడీవో సాల్మన్ రాజు .ఆర్ డబ్యు ఏఇ మధుసూధన్ రెడ్డి లతో కలిసి గ్రామ పారిశుధ్య పనులను పరిశీలించారు.నంద్యాల సబ్ కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ గ్రామములోని సచివాలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పరిశుభ్రత పై అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు నకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు వస్తున్నాయని కాలువలలో. కుంటలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తద్వారా డెంగ్యూ వ్యాధి వచ్చే అవకాశం ఉందని అలా రాకుండా ఉండుట కొరకు గ్రామములో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కొద్దీ రోజుల క్రితమే డెంగ్యూ వలన మరణాలు కూడా సంభవించాయి అని అన్నారు. ఇలా జరగకుండా ఉండాలంటే ప్రజలు కూడ వారి వారి గృహాలను .గృహాలపరిసర ప్రాంతాలలో శుభ్రత పాటించాలని కోరారు. మరియు గ్రామపంచాయతీ లోని పారిశుధ్య కార్మికులు వాటర్ ట్యాంక్ లను శుద్ధి చేయాలన్నారు . హైడ్రోక్లోరైడ్ ద్రావణాన్ని పిచికారీ చేస్తుండాలిని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎవరైనా విధులయందు అలసత్వం వస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల తహసీల్దార్ మాధవ . సిరివెళ్ల ఎంపీడీవో సాల్మన్ రాజు .ఏఇ .మధుసూధన్ రెడ్డి స్థానిక గ్రామపెద్దలు గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బంది గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని నిరసన..



కుక్కునూరు, సెప్టెంబర్ 7, ( విభారె) పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండల పరిధిలోని కుక్కునూరు, అమరవరం పి.హెచ్.సి ల వద్ద మంగళవారం నాడు ఆశ డే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేసి అనంతరం సమస్యలు తో కూడిన వినతిపత్రాన్ని వైద్యాధికారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ.... గత 14 సంవత్సరాలుగా పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం వీరి సేవలను గుర్తించి కార్మికులుగా గుర్తించి ఇతర సౌకరక్యాలను కల్పించాలని అన్నారు. 60 సంవత్సరాలు వయస్సు వచ్చే వరకు పనిచేయించుకొని ఆశా వర్కర్స్ కు ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించకుండానే తొలగించటం సరైంది కాదని, విధి నిర్వహణలో ప్రమాదవ శాత్తు మరియు అనారోగ్యంతో చాలా మంది ఆశా వర్కర్లు అర్థాంతరంగా చనిపోతున్నారు. ఆయన ప్రభుత్వం మాత్రం ఆశా వర్కర్స్ కు గ్రూప్ ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించకుండ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సెప్టెంబర్ 13 వ తేదిన కలక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో రాష్ట్రం వ్యాప్తంగా ఆశ వర్కర్స్ అందరూ పాల్గొనాలని సాయికిరణ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశాలను పర్మినెంట్ చేయాలని. సచివాలయాలకు ఆశాల బదలాయింపు వెంటనే ఆపాలని, ఆధికార , రాజకీయ వేధింపులు అరికట్టాలని. రక్షణ పరికరాలు ఇవ్వాలి ( శానిటైజర్స్ , మాస్కులు , గౌజులు ) సంక్షేమ పథకాలు అమలు చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి . రూ . 3 లక్షలు ఎక్స్ గ్రేషియో , వేతనంలో సగం పెన్షన్ , కుటుంబంలో ఒకరికి ఆశ ఉద్యోగం ఇవ్వాలని . పనిభారాన్ని తగ్గించాలని , వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోనే ఆశాలతో పని చేయించాలని. 1000 మంది జనాభాకు ఒక ఆశాను నియమించాలి. రూ . 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలి . ఆరోగ్య రంగానికి జీడీపీలో 6 శాతం నిధులు కేటాయించాలి. రూ . 10 వేలు వేతనం ఒకేసారి ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశలు కారం రాజేశ్వరి, కాక బాపనమ్మ, సునీత, పట్ల సుస్మిత, సరస్వతి, నాగమణి, మునెమ్మ, శ్రావణి, కుమారి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో శ్రీశ్రీశ్రీ తిరువేంగడ రామానుజ జీయర్ స్వామి మఠంలో పెద్ద శాత్తుమొర

తిరుమల,, సెప్టెంబర్ 7, ( విభారె) తిరుమల శ్రీవారి ఆలయంకు ఎదురుగా ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ మఠం స్థాపించి 900 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీశ్రీశ్రీ తిరువేంగడ రామానుజ జీయర్ స్వామి మఠంలో మంగళవారం ఉదయం పెద్ద శాత్తుమొర, విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ రామానుజులవారు తిరుమలలో పెద్ద జీయర్ మఠం స్థాపించిన విషయం విదితమే. లోక కల్యాణార్థం, కరోనా వ్యాధి మూడవ వేవ్ వ్యాప్తి నివారణకు శ్రీవారిని ప్రార్థిస్తూ శ్రీశ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో సెప్టెంబరు 3నుండి 7వ తేదీ నుండి ఆళ్వారులు రచించిన 4 వేల పాశురాలను, రామానుజ నూత్తందాది, ఉపదేశ రత్నమాల అఖండ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, శిష్య బృందం పాల్గొన్నారు.

## వినాయక చవితికి అనుమతి ఇవ్వాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్

### నిబంధనలకు లోబడి ఉత్సవాలు జరుపుకుంటాం మారుతిమోహన్

కౌతాళం సెప్టెంబర్ 7, ( విభారె) :విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు మారుతీమోహన్ గారి ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్ కౌతాళం ప్రకాండ తరుపున వినాయక ఉత్సవాలకు అనుమతి ఇవ్వవలసినాదిగా స్థానిక మండల తహశీల్దార్ చంద్రశేఖర్ వర్మకు, ఎంపీడీఓ సూర్యనారాయణ, స్థానిక పోలీస్ స్టేషన్ నందు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం స్థానిక బిస్మిల్లా సర్కిల్ నందు ప్రభుత్వ వైఖరికి నిరసనగా ధర్నా చేయడమైనది. ఈ సందర్భంగా మారుతీమోహన్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలు హిందువుల మనోభావాలను



కించపరిచే విధంగా ఉన్నాయి రాజకీయాపార్టీల వారు ఊరురా పాదయాత్రలు మరియు బహిరంగ సభలు చర్చులు మసీదులలో గుంపులు గుంపులుగా ప్రార్థనలు చేసినప్పుడు రాని కరోనా కేవలం హిందువులు సంప్రదాయాలు ప్రకారం పండుగలు జరుపుకుంటుంటే కరోనా బూచిని చూపి ఆంక్షలు విధించడం సరైనది కాదు కావున ప్రభుత్వం వారు అలోచించి హిందూ సంప్రదాయాల కు విఘతం కలిగించకుండా అనుమతి ఇవ్వవలసినదిగా అధికారులని కోరుచున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ నరేష్ విజయ్ చంద్రశేఖర్ రామకృష్ణ వివిధ వినాయక మంటపం నిర్వాహకులు ఈ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.


## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నారాయణ స్కూల్....

### విద్యార్థి సంఘాలునాసిరకమైన కిటికీలు ఏర్పాటు చేయడంతో విద్యార్థికి బలమైన గాయం

ఎమ్మిగనూరుసెప్టెంబర్ 7, ( విభారె) పట్టణంలోని నారాయణ పాఠశాల విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని , ఎమ్మిగనూరు విద్యార్థి సంఘాల నాయకులు మహేంద్ర బాబు ,విజేంద్ర ,వీరేష్ యాదవ్,రాజేష్,ఉసేని,రంగప్ప లు స్థానిక నారాయణ పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న సుబ్రహ్మణ్యంకు కిటికీ తల పలగడంతో , వారిని పరామర్శించి ప్రిన్సిపాల్ తో వాగ్వాదం చేసుకుని ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంఈవో ఆంజనేయులు కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో సరైనటువంటి సౌకర్యాలు లేకున్నా , వేలకు వేలు ఫీజులు తల్లిదండ్రులను మోసం చేస్తూ వసూలు చేస్తున్నారని, విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాల నాయకులు సమీర్, ఖాదర్, లక్ష్మణ్, అజిత్, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## దసరా బరిలో దిగుతున్న 'ఎనిమీ'




కోలీవుడ్ స్టార్ హీరోలు విశాల్ – ఆర్య కలిసి నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ "ఎనిమీ". ఆనంద్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో 'గద్దల కొండ గణేష్' ఫేమ్ మృణాళిని రవి హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు – ఇటీవల వచ్చిన టీజర్ – సాంగ్స్ ఆకట్టుకున్నాయి. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మేకర్స్ రిలీజ్ కు రెడీ చేస్తున్నారు."ఎనిమీ" చిత్రాన్ని దసరా పండుగ కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వదిలిన అనౌన్స్ మెంట్ పోస్టర్ ఆసక్తికరంగా ఉంది. విశాల్ – ఆర్య ఇద్దరూ తీవ్ర గాయాలతో క్రూరంగా కనిపిస్తున్నారు. ఒకరిపై ఒకరు కోపంతో రగిలిపోతూ యుద్ధానికి సిద్ధం అవుతున్నట్లు ఈ పోస్టర్ చూస్తే అర్థం అవుతుంది.'వాడు – వీడు' సినిమా వచ్చిన పదేళ్ల తర్వాత "ఎనిమీ" చిత్రంలో విశాల్ – ఆర్య స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఇది శత్రువులుగా మారిన ఇద్దరు స్నేహితుల కథ అని తెలుస్తోంది. ఇందులో హీరో ఎవరు విలన్ ఎవరనేది తెలియాలంటే సినిమా విడుదలయ్యే వరకు ఆగాల్సిందే. తెలుగు తమిళ హిందీ భాషల్లో రూపొందుతున్న ఈ సినిమా రిలీజ్ డేట్ ని త్వరలోనే వెల్లడించనున్నారు.'ఎనిమీ' చిత్రాన్ని మినీ స్టూడియోస్ పతాకంపై ఎస్. వినోద్ కుమార్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఆర్ది రాజశేఖర్ ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించగా.. రేమాండ్ డేర్రిక్ ఎడిటింగ్ వర్క్ చేశారు. ఎస్ ఎస్ థమన్ సంగీతం సమకూర్చగా.. శ్యామ్ సీఎస్ బ్యాగ్రౌండ్ స్కోర్ అందించారు. ఈ చిత్రంలో ప్రకాష్ రాజ్ – మమతా మోహన్ దాస్ – తంబి రామయ్య – కరుణాకరన్ ఇతర పాత్రల్లో నటించారు.

## కింగ్ నాగ్ వదిలిన హర్భజన్ సింగ్ 'ఫ్రెండ్ షిప్' ట్రైలర్..!




స్పిన్ మాయాజాలంతో ఇండియాకు ఎన్నో విజయాలు అందించిన భారత క్రికెటర్ హర్భజన్ సింగ్.. క్రికెట్ కు గుడ్ బై చెప్పిన తర్వాత సెకెండ్ ఇన్నింగ్స్ ను సినీ ఇండస్ట్రీలో మొదలు పెట్టారు. హర్భజన్ సింగ్ హీరోగా "ఫ్రెండ్ షిప్" అనే సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. యాక్షన్ కింగ్ అర్జున్ ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తుండటం విశేషం. తమిళ 'బిగ్ బాస్' ఫేమ్ లోస్లియా మరియనేసన్ హీరోయిన్ గా నటిస్తోంది.తెలుగు తమిళ హిందీ కన్నడ మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. తెలుగు తమిళ హిందీ కన్నడ మలయాళ భాషల్లో ఏకకాలంలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు – పాటలు సినిమాపై ఆసక్తిని కలిగించాయి. ఈ క్రమంలో తాజాగా సినిమా తెలుగు ట్రైలర్ ను కింగ్ అక్కినేని నాగార్జున రిలీజ్ చేసి చిత్ర బృందానికి విషెస్ అందించారు."ఫ్రెండ్ షిప్" ట్రైలర్ లో అమ్మాయిలు ఉండరని మెకానికల్ బ్రాంచ్ లో చేరిన కాలేజీ స్టూడెంట్ పాత్రలో హర్భజన్ ను చూపించారు. ఓ అమ్మాయి హత్య జరగడం.. దీనికి విశ్వ (హర్భజన్ సింగ్) తో సహా పలువురు కాలేజీ స్టూడెంట్స్ ను బాధ్యులను చేస్తూ పోలీసులు అరెస్ట్ చేయడం.. ఈ నేపథ్యంలో జరిగే గొడవలను ఇందులో చూపించారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల ఇతివృత్తంగా ఈ సినిమా తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. మహిళల స్వేచ్ఛపై ఆంక్షలు విధించే సమాజ తీరును ఈ చిత్రంలో ప్రశ్నిస్తున్నారు.'ఏ ఒక్క స్త్రీ.. మగవాడి ప్రత్యేక అవసరం కోసం సృష్టించింది కాదు.. ఆడది అంటే మనకు బాధ్యత. ఈ అందమైన విషయాన్ని మాకు నేర్పింది ఫ్రెండ్ షిప్' అనే వచ్చే డైలాగ్ ఆకట్టుకుంటోంది. అర్జున్ – హర్భజన్ ఇద్దరూ యాక్షన్ సీన్స్ తో అదరగొట్టారు. 'ఫ్రెండ్ షిప్' ట్రైలర్ ఫన్నీ – ఎమోషనల్ అండ్ యాక్షన్ సీన్స్ తో ఆద్యంతం ఆకట్టుకుంటోంది. బౌలర్ గా సక్సెస్ అయిన భజ్జీ.. హీరోగా ఏ మేరకు అలరిస్తారో చూడాలి.'ఫ్రెండ్ షిప్' చిత్రానికి జాన్ పాల్ రాజ్ మరియు శ్యామ్ సూర్య దర్శకత్వం వహించారు. సీన్ టౌవా స్టూడియోస్ మరియు సినీ మాస్ స్టూడియోస్ బ్యానర్స్ పై జేపీఆర్ – స్టాలిన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. డీఎం ఉదయ్ కుమార్ సంగీతం సమకూర్చగా.. సి.శాంతా కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. ఇప్పటికే విడుదల కావాల్సిన ఈ చిత్రం కరోనా కారణంగా వాయిదా పడింది. ఇప్పుడు పరిస్థితులు సానుకూలంగా ఉండటంతో.. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ ప్రకటించే అవకాశం ఉంది.

## దంగల్ బ్యూటీ మత్తుగా గమ్మత్తుగా కనిపిస్తోందిగా



మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ తో దంగల్ బ్యూటీ సనాషేక్ ఎఫైర్! అంటూ చాలా కాలంగా కథనాలు వైరల్ అవుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలే అమీర్ ఖాన్ తన సహచరి కిరణ్ రావుకు విడాకులు ఇవ్వడానికి కారణం దంగల్ బ్యూటీ ఫాతిమా సనా షేక్ అంటూ ప్రచారమైంది.అదంతా అటుంచితే ఇటీవలి కాలంలో ఫాతిమా కెరీర్ అంతంత మాత్రంగానే సాగుతోంది. తన కెరీర్ విషయంలో ఫాతిమా కొంత ఫ్రస్టేటెడ్ గానే ఉంది. అయితే ఎట్టకేలకు తనకు ఓ అద్భుతమైన ఆఫర్ దక్కింది. అది కూడా ప్రముఖ దర్శకులు మేఘనా గుల్జార్ తెరకెక్కించే భారీ చిత్రంలో అవకాశం కావడం విశేషం. కత్రిన ప్రియుడు విక్కీ కౌశల్ తో కలిసి 'సామ్ బహదూర్'లో ఫాతిమ నటిస్తోంది. 2017 లో చిత్రనిర్మాతలు మేఘనా గుల్జార్ – రోనీ స్క్రూవాలా ఫీల్డ్ మార్షల్ సామ్ మానేక్షా జీవితంపై సినిమా చేసే ఆలోచన ఉందని ప్రకటించారు. దాపు రెండు సంవత్సరాల తరువాత విక్కీ కౌశల్ ఈ చిత్రంలో టైటిల్ రోల్ పోషిస్తారని వెల్లడైంది. ఈ సంవత్సరం ఏప్రిల్ లో సినిమాకి టైటిల్ కూడా వచ్చింది."ఆత్యుతమ వ్యక్తి.. ధైర్యవంతుడుమా సామ్ బహదూర్. ఫీల్డ్ మార్షల్ చసామ్ మానెక్షా జన్మదినం సందర్భంగా చసామ్ బహదూర్ కథతో సినిమా చేస్తున్నాం " అని విక్కీ ఇన్ స్టాగ్రామ్ లో రాశాడు. తాజాగా మేఘనా గుల్జార్ దర్శకత్వం లో తెరకెక్కనున్న ఈ చిత్రంలో ఫాతిమా సనా షేక్ నటిస్తుందని వెల్లడైంది. సామ్ బహదూర్ లో కీలక పాత్ర పోషించడానికి మేకర్స్ ఫాతిమాను సంప్రదించారు. ఇక సోషల్ మీడియాల్లో ఫాతిమ వరుస ఫోటోషూట్లు ఇటీవల వైరల్ గా మారుతున్నాయి. తాజాగా ఫాతిమ షేర్ చేసిన ఓ ఫోటోగ్రాఫ్ చాలా స్పెషల్ గా ఆకర్షణీయగా కనిపిస్తోంది. ఇది యువతరంలో వైరల్ గా మారింది. ప్రస్తుతం సామ్ బహదూర్ చిత్రం ప్రీ–ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది ప్రారంభంలో లాంచ్ అయ్యే అవకాశం ఉంది అని తెలుస్తోంది.సామ్ మనేక్షాగా విక్కీ కౌశల్ నటిస్తున్నాడు. అతడి ఫస్ట్ లుక్ 2019 లో ఆవిష్కరించారు. "ది స్వాష్ బకింగ్ జనరల్ ఉ ఫస్ట్ ఫీల్డ్ మార్షల్ ఆఫ్ ఇండియా– సాంఓ మనేక్ షా. అతని ప్రయాణాన్ని తెరపై ఆవిష్కరించే అవకాశం లభించినందుకు గర్వంగా భావిస్తున్నాను. అతని మరణ వార్షికోత్సవం సందర్భంగా అతనిని గుర్తు చేసుకుంటూ ఉ మేఘన–రోనీతో కొత్త ప్రారంభమిదని భావిస్తున్నాను.. అని అన్నారు. నిర్మాత స్క్రూవాలాతో విక్కీ కౌశల్ మూవీ 'ది ఇమ్మోర్టల్ అశ్వత్థామ' ప్రస్తుతానికి నిలిపివేయబడింది. ఇందులో కియరా అద్వానీ – భూమి పెడ్నేకర్ తదితరులు నటిస్తున్నారు.

## అలా అయితే రహానే నిజంగా అదృష్టవంతుడే!



న్యూఢిల్లీ: టీమిండియా టెస్టు వైస్ కెప్టెన్ అజింక్య రహానేను పక్కన పెట్టి, అతడి స్థానంలో ఇతర ఆటగాళ్లకు చోటు ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ అన్నాడు. ఫాంలో లేని వాళ్లు తప్పుకొంటేనే కొత్త వాళ్లకు అవకాశాలు వస్తాయని పేర్కొన్నాడు. రహానేకు ఉద్వాసన పలకడం ద్వారా హనుమ విహారి, సూర్యకుమార్ యాదవ్ వంటి వాళ్లకు జట్టులో చోటు దక్కుతుందని అభిప్రాయపడ్డాడు. కాగా ఓవల్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో అజింక్య రహానే పేలవమైన ప్రదర్శనతో తేలిపోయిన సంగతి తెలిసిందే.తొలి ఇన్నింగ్స్‌లో 14 పరుగులు చేసిన అతడు.. రెండో ఇన్నింగ్స్‌లో డకౌట్‌గా వెనుదిరిగాడు. ఇక ఈ సిరీస్(లార్డ్స్ వేదికగా జరిగిన రెండో టెస్టులో అర్ధశతకం చేసినప్పటికీ ఫాం కొనసాగించలేకపోయాడు)లో మాత్రమే కాదు.. గతేడాది మెల్‌బోర్న్ టెస్టులో చివరిసారి సెంచరీ చేసిన రహానే ఆ తర్వాత ఆడిన 11 టెస్టుల్లో కనీస స్థాయి ప్రదర్శన కనబరచలేకపోయాడు. దీంతో రహానే ఆటతీరుపై విమర్శలు వస్తున్నాయి.టీమిండియా టెస్టు దిగ్గజం వీవీఎస్ లక్ష్మణ్ సైతం రహానేను పక్కన పెట్టాల్సిన సమయం వచ్చేసిందని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఇక తాజాగా.. మంజ్రేకర్ స్పందిస్తూ.. "జట్టులో చోటు కోసం ఎదురుచూసే వారి గురించి కూడా ఆలోచించాలి. నన్నే ఉదాహరణగా తీసుకోండి. అప్పట్లో నన్ను డ్రాప్ చేస్తేనే కదా.. రాహుల్ ద్రవిడ్ వంటి ఆటగాళ్లు టీంలోకి వచ్చారు.ఇప్పుడు హనుమ విహారి, సూర్యకుమార్ యాదవ్ పరిస్థితి కూడా అంతే.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**